# ఉద్యోగాలు వెతకొద్దు.. సృష్టించండి

**● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి పిలుపు ● జి.డి.నాయుడు జీవితం యువతకు ఆదర్శమని వెల్లడి**

హైదరాబాద్ పెన్ పవర్: యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా.. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. నూతన ఆవిష్కరణలతోనే దేశం స్వయం సమృద్ధి సాధిస్తుందన్నారు. మూడో తరగతిలోనే చదువు మానేసినా స్వయంకృషితో గొప్ప ఆవిష్కర్తగా ఎదిగిన జి.డి.నాయుడు జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ కావూరి హిల్స్‌లోని ఓ హోటల్‌లో ం

- మిగతా 6లో...






రోడ్డు ఆక్రమించిన అక్రమ నిర్మాణం.. సీజ్ చేసిన చిత్రం..




# 'సీజ్' చేసినం..! మై- క్యూర్ 'క్లోజ్' చేసినం..!

- రోడ్డు ఆక్రమణ సమస్యకు పరిష్కారమేది..? యాప్‌లో సమస్య పరిష్కారమంటూ క్లోజ్..!
- 'సీజ్'తోనే సరిపెట్టారా..? రోడ్డు ఆక్రమణ తొలగించారా..? ఏం ఘనకార్యం చేశారని..?
- అక్రమ నిర్మాణంలో మార్పులేదు.. పరిష్కారం అయినట్టు యాప్‌లో తప్పుడు సమాచారం..?
- బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీ అక్రమ నిర్మాణంపై విమర్శల పాలవుతున్న అధికారుల తీరు..!

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 23:** రోడ్డు ఆక్రమణ, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోగా, మున్సిపల్ యంత్రాంగం వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.. దుండిగల్ సర్కిల్-59, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీ, రోడ్ నంబర్-1లో రోడ్డు ఆక్రమణకు సంబంధించి స్థానికుడు గడ్డం శ్రీనివాసులు చేసిన ఫిర్యాదుపై టౌన్ ప్లానింగ్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేసి, భవనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఆక్రమణ తొలగింపు జరిగిందా..? రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వచ్చిందా..? అనే కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేకుండానే మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో ఫిర్యాదును పరిష్కరించినట్లు నమోదు చేయడం వివాదాస్పదంగా మారింది.. నిర్మాణానికి సంబంధించిన అనుమతుల వివరాలు సైతం షోకాజ్ నోటీసులో ప్రస్తావించలేదని ఫిర్యాదుదారుడు, స్థానికులు ఆరోపిస్తున్నారు..

-4లో



# కరవుపై ప్రణాళిక లేని ప్రభుత్వం

- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీల సూచనలు తీసుకోవాలి
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల కరవు వచ్చినా ముఖ్యమంత్రి దృష్టిసారించడం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు సీఎం, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పంట నష్టం జరిగిన ప్రాంతాలకు వెళ్లలేదని, ఎల్‌నినోపై ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "రాష్ట్రంలో కరవు తాండవిస్తోంది. హైదరాబాద్‌లో ఇప్పటికే ట్యాంకర్లను బుక్ చేస్తున్నారు. కరెంటు కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్‌రెడ్డికి సరైన ప్రణాళిక లేదు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీల సూచనలు తీసుకోవాలి. కాంగ్రెస్ కుయుక్తులను తిప్పి కొట్టేందుకు నవంబరు 1న హైదరాబాద్‌లో మహా పాదయాత్ర చేస్తున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల నిర్ణయంపై శనివారం కీలక సమావేశం ఉంది. ఈ ఎన్నికల్లో జనసేనతో పొత్తు విషయం అధిష్ఠానంతో మాట్లాడాక నిర్ణయిస్తాం. తప్పుడు ప్రణాళికలతో రాష్ట్రానికి భారాస భారీ నష్టం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక లేక నష్టపరుస్తోంది" అని రామచందర్‌రావు అన్నారు.



## తుడుము పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఉద్యోగులు..

**శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు..**



తుడుము పద్మారావును శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు..

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 23:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మారావును తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు, జీడిమెట్ల డిపో ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.. దసరా పండుగను పురస్కరించుకుని ఆయనను శాలువాతో సత్కరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆత్మీయంగా పలకరించుకుని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. బాబు, రాష్ట్ర నాయకులు బి.ఎల్. నారాయణ, జీడిమెట్ల డిపో కార్యదర్శి నిరంజన్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్‌తో పాటు కృష్ణ, రాజు, రాముడు, వీరయ్య, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.. దసరా పండుగ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహభావం, ఆత్మీయతను చాటుకున్నారు..

# అల్వాల్ తహసీల్దార్ రాములుపై విజిలెన్స్ విచారణకు డిమాండ్..?

**-విధులకు గైర్హాజరైనా జీతభత్యాలు పొందుతున్నారంటూ సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు..!**

- మిగతా 6లో...

- పారిశ్రామిక వ్యర్థాలను ఎవరు కాల్చుతున్నారు..? అధికారుల పర్యవేక్షణ ఏది..? అంటూ ప్రశ్నలు..
- వ్యర్థాల దహనంపై చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ డిమాండ్..
- రాంకీలో శుద్ధి చేయాల్సిన వ్యర్థాలను, రాంకీ ఎదుటే చెత్త పారబోసి మంటలు..
- దట్టమైన పొగతో తండావాసుల ఉక్కిరిబిక్కిరి..! ఇప్పటికే తాండాను చుట్టుముట్టిన కాలుష్యం..
- స్టాండర్డ్ గ్లాస్ కంపెనీ వ్యర్థాలంటూ స్థానికుల ఆరోపణలు..?
- అసలు వ్యర్థాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో..? సంబంధిత అధికారులు గుర్తించాలని డిమాండ్..
- ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో గిరిజనులు సతమతం..
- తరచూ చెత్త కాల్చడంతో శ్వాసకోశ సమస్యలు వస్తాయని భయాందోళన చెందుతున్న గిరిజనులు..
- క్యాన్సర్ కారక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తాండావాసులు ఆందోళన..
- కాలుష్య నియంత్రణ మండలి నిఘా లేదని ఆరోపణలు.? వ్యర్థాల నిల్వలు, బహిరంగ దహనంపై చర్యలేవి..?
- దుండిగల్ కమిషనర్ తక్షణమే స్పందించాలి.. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ డిమాండ్..
- తాండా వాసులతో వెళ్ళి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్న మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్..

దుండిగల్ తాండాలో కంపెనీ వ్యర్థాలను కాల్చేస్తున్న దృశ్యాలు..



-5లో

# రాంకీ ఎదుటే..! కంపెనీ వ్యర్థాల దహనం..!

**దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్న దుండిగల్ తాండా-2 ప్రజలు..!**



రోడ్డు ఆక్రమించిన అక్రమ నిర్మాణం.. సీజ్ చేసిన చిత్రం..

# 'సీజ్' చేసినం..!

# మై- క్యూర్ 'క్లోజ్' చేసినం..!

- రోడ్డు ఆక్రమణ సమస్యకు పరిష్కారమేది..? యాప్‌లో సమస్య పరిష్కారమంటూ క్లోజ్..!
- 'సీజ్'తోనే సరిపెట్టారా..? రోడ్డు ఆక్రమణ తొలగించారా..? ఏం ఘనకార్యం చేశారని..?
- అక్రమ నిర్మాణంలో మార్పులేదు.. పరిష్కారం అయినట్టు యాప్‌లో తప్పుడు సమాచారం..?
- బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీ అక్రమ నిర్మాణంపై విమర్శల పాలవుతున్న అధికారుల తీరు..!

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 23:

**రోడ్డు ఆక్రమణ, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోగా, మున్సిపల్ యంత్రాంగం వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.. దుండిగల్ సర్కిల్-59, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీ, రోడ్ నంబర్-1లో రోడ్డు ఆక్రమణకు సంబంధించి స్థానికుడు గడ్డం శ్రీనివాసులు చేసిన ఫిర్యాదుపై టౌన్ ప్లానింగ్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేసి, భవనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఆక్రమణ తొలగింపు జరిగిందా..? రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వచ్చిందా..? అనే కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేకుండానే మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో ఫిర్యాదును పరిష్కరించినట్లు నమోదు చేయడం వివాదాస్పదంగా మారింది.. నిర్మాణానికి సంబంధించిన అనుమతుల వివరాలు సైతం షోకాజ్ నోటీసులో ప్రస్తావించలేదని ఫిర్యాదుదారుడు, స్థానికులు ఆరోపిస్తున్నారు..**

- షోకాజ్ నోటీసు ఇచ్చామని, చర్యలు తీసుకున్నామని.. మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో టిపిఎస్ సమాధానం..
- 'మై-క్యూర్ సిటిజన్ యాప్' ఫిర్యాదును 'క్లోజ్' చేసి చేతులు దులుపుకున్న దుండిగల్ టౌన్‌ప్లానింగ్..!
- ప్రశ్నిస్తే అధికారుల పొంతన లేని సమాధానం..! విక్రమార్కుని కథలు వినిపిస్తున్న వైనం..
- ఎవరో ఎక్కడో 7 ప్లీట్లు జరిగారని.. అదంతా సర్వే చేస్తేనే చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్న టిపిఎస్..
- దీంతో మరిన్ని రోడ్డు కబ్జాలు బయట పడొచ్చేమో.. కానీ సమస్య పరిష్కృతం అవుతుందా..?
- అవన్నీ తొలగిస్తారా..? వాటిని సాకుగా చూపుతూ ఈ రోడ్డు కబ్జాను,నిబంధనలు ఉల్లంఘనను వదిలేయడానికా.?
- గతంలో రోడ్డు ఆక్రమణలను, చూసీచూడనట్టు వదిలేసింది మీ అధికారులే కదా..?
- వాటి సర్వేతో ఈ రోడ్డు ఆక్రమణ- నిర్మాణం నిబంధనల ఉల్లంఘన ఎలా సక్రమం అవుతుంది..?
- లాజిక్ మిస్ అవుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు.. ఇష్టానుసారంగా పై అధికారులకు సమాధానమా..?
- పైన వాళ్ళు జరిగినందుకే.. నేను జరిగానని ఈ నిర్మాణ దారుడు చెప్పాడట..!
- చెప్పే వాళ్ళకు వినేవారు లోకువ అంటే ఇదేనేమో..! రోడ్డు ఆక్రమణకు పరోక్షంగా సహకరిస్తున్నారా..?
- అక్రమార్కులకు ఇచ్చిన ప్రాధాన్యత.. రోడ్డు కబ్జా, నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదుకు లేదా..?
- సిఎంసి మై-క్యూర్ యాప్ ఫిర్యాదును కూడా నీరు గారుస్తున్న దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు..
- కంప్లైంట్ దుండిగల్ సర్కిల్ గ్రీన్‌హిల్స్ కాలనీలో..! కానీ లొకేషన్ నిజాంపేట్ సర్కిల్‌గా నమోదు..!
- సెల్ ఫోన్ ప్రాబ్లమ్ అంటున్న ఇంచార్జ్ టిపిఎస్ సాయితేజ..!సమస్య పరిష్కారం.. సీజ్ చేయడమేనా..?
- నిర్మాణం 'సీజ్'చేస్తే కూల్చేసినట్టేనా..? మై-క్యూర్ సిటిజన్ యాప్ 'క్లోజ్'చేస్తే రోడ్డు ఆక్రమణ క్లియర్ అయినట్టేనా..?
- సుమారు 50 అడుగుల పొడవున 15.5 అడుగుల వెడల్పుతో కబ్జా ఆరోపణలపై ఇంత నిర్లక్ష్యమా..?

## ఫిర్యాదు నుంచి 'క్లోజర్' వరకు.. ఏం జరిగింది..?

గ్రీన్‌హిల్స్ కాలనీలో రోడ్డు ఆక్రమణతో నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ గడ్డం శ్రీనివాసులు మొదట జూలై 7న సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటికి నిర్మాణం బేస్‌మెంట్, ఫుటింగ్‌ల దశలోనే ఉందని, ఆ సమయంలోనే అధికారులు స్పందించి ఉంటే నిబంధనల ఉల్లంఘనలను అడ్డుకునే అవకాశం ఉండేదని ఆయన పేర్కొంటున్నారు.. అయితే, తగిన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంతో నిర్మాణం జీం2 స్థాయికి చేరే వరకు అధికారుల అండతోనే వచ్చిందని ఆయన ఆరోపించారు.. అధికారులు స్పందించక పోవడంతో, 2026 సెప్టెంబర్ 28న సిఎంసి ప్రజావాణి ద్వారా ఫిర్యాదు నమోదు కాగా, గ్రీవెన్స్ ఐడీ 2809266169937గా రసీదు జారీ అయింది. రోడ్డు ఆక్రమణను తొలగించాలని చేసిన ఈ ఫిర్యాదును సంబంధిత టౌన్‌ప్లానింగ్ విభాగానికి బదిలీ చేశారు. ఫిర్యాదుపై టీపీఎస్ జి.సాయి తేజకు బాధ్యతలు అప్పగించినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి..



రోడ్డు ఆక్రమణ పరిష్కరించామని మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన చిత్రం..













## షోకాజ్ నోటీసు ఇచ్చారు.. భవనం సీజ్ చేశారు.. ఆక్రమణ సంగతేంటి..?

ఫిర్యాదుపై షోకాజ్ నోటీసు జారీ చేసి, నిర్మాణాన్ని సీజ్ చేసినట్లు అధికారులు 'మై-క్యూర్ సిటిజన్ యాప్'లో పేర్కొన్నారు. అయితే, భవనాన్ని సీజ్ చేయడం ఒక చర్యలో భాగమే అయినప్పటికీ..! రోడ్డును ఆక్రమించిన భాగాన్ని తొలగించడం లాంటి కీలక అంశాన్ని కాలయాపన చేయడంపై ఫిర్యాదుదారుడు ప్రశ్నిస్తున్నారు.. నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందా..? నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భాగాలను తొలగించారా..? రోడ్డు హద్దులను పునరుద్ధరించారా..? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.. అధికారులు జారీ చేసిన నోటీసు, ఫిర్యాదుకు యాప్‌లో ఇచ్చిన సమాధానం, నిర్మాణం వద్ద కనిపిస్తున్న సీజ్ టేపులు, భవనం ఫొటోలు ఈ వ్యవహారంలో కీలక ఆధారాలుగా నిలుస్తున్నాయి.. అయితే, ఫొటోల్లో సీజ్ టేపులు కనిపించడం మాత్రమే ఆక్రమణ తొలగించినట్టా..? నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకున్నారని భావించాలా..? అంటూ అధికారులపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి..

## యాప్‌లో పరిష్కారం..! భౌతికంగా యధాస్థితి..

మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో మొదట ఫిర్యాదు స్థితి, ఆఫీసర్ హాజరైనట్లు చూపగా.. ప్రస్తుతం రోడ్డు ఆక్రమణను పరిష్కరించినట్టుగా టిపిఎస్ సాయితేజ పేర్కొనడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అధికారుల సమాధానం 'షోకాజ్ నోటీసు జారీ చేశాం, చర్యలు తీసుకున్నాం' అని ఉన్నప్పటికీ, ఫిర్యాదుదారుడి ప్రధాన అభ్యర్థన అయిన రోడ్డు ఆక్రమణ తొలగింపుపై స్పష్టమైన వివరాలు కనిపించడం లేదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. ఫిర్యాదును పరిష్కరించినట్లు నమోదు చేయడానికి ముందు, రోడ్డు ఆక్రమణ తొలగించారా..? ఫిర్యాదుదారుడికి చర్యల వివరాలు తెలియజేశారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఫిర్యాదు పరిష్కారం అంటే కేవలం నోటీసు జారీ, సీజ్ చేయడమేనా..? అన్న ప్రశ్నలు వస్తున్నాయి.. సిఎంసి మై-క్యూర్ సిటిజన్ యాప్‌లో రోడ్డు కబ్జాను పరిష్కరించామని దర్జాగా సమాధానం ఇచ్చిన టిపిఎస్ సాయితేజను ప్రశ్నిస్తే, షోకాజ్ నోటీసులిచ్చి, సీజ్ చేశామని ప్రస్తావించారు.. రోడ్డు కబ్జా క్లియర్ కాలేదు కదాని అడిగితే పొంతనలేని సమాధానం చెప్పడం గమనార్హం.. షోకాజ్ నోటీసులో అనుమతుల వివరాలు ఏవి..?

**ఈ వ్యవహారంలో మరో కీలక అంశం భవన నిర్మాణ అనుమతులు. షోకాజ్ నోటీసులో నిర్మాణానికి సంబంధించిన అనుమతి , మంజూరైన అంతస్తులు, అనుమతించిన సెట్‌బ్యాక్‌లు తదితర వివరాలు ప్రస్తావించలేదని ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నారు. అసలు భవనానికి అనుమతి మంజూరైందా..? లేదా అన్నది సందేహంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఫిర్యాదుపై పరిశీలించి రోడ్డు ఆక్రమణ, సెట్‌బ్యాక్‌లు ఉల్లంఘించినట్లు పేర్కొన్న అధికారులు, అనుమతులకు సంబంధించిన వివరాలు పొందు పరచకపోవడం ప్రశ్నలు లేవనెత్తుతోంది.. అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టిన అధికారులు సంబంధిత అనుమతుల వివరాలను వెల్లడించి, నిబంధనల ఉల్లంఘన ఏ మేరకు జరిగిందో తెలియజేయాలని కోరుతున్నారు**



దుండిగల్ తాండాలో కంపెనీ వ్యర్థాలను కాల్చేస్తున్న పరిశ్రమలు..

# రాంకీ ఎదుటే..!
# కంపెనీ వ్యర్థాల దహనం..!



## దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్న దుండిగల్ తాండా-2 ప్రజలు..!

- పారిశ్రామిక వ్యర్థాలను ఎవరు కాల్చుతున్నారు..? అధికారుల పర్యవేక్షణ ఏది..? అంటూ ప్రశ్నలు..
- వ్యర్థాల దహనంపై చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ డిమాండ్..
- రాంకీలో శుద్ధి చేయాల్సిన వ్యర్థాలను, రాంకీ ఎదుటే చెత్త పారబోసి మంటలు..
- దట్టమైన పొగతో తండావాసుల ఉక్కిరిబిక్కిరి..! ఇప్పటికే తాండాను చుట్టుముట్టిన కాలుష్యం..
- స్టాండర్డ్ గ్లాస్ కంపెనీ వ్యర్థాలంటూ స్థానికుల ఆరోపణలు..?
- అసలు వ్యర్థాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో..? సంబంధిత అధికారులు గుర్తించాలని డిమాండ్..
- ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో గిరిజనులు సతమతం..
- తరచూ చెత్త కాల్చడంతో శ్వాసకోశ సమస్యలు వస్తాయని భయాందోళన చెందుతున్న గిరిజనులు..
- క్యాన్సర్ కారక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తాండావాసులు ఆందోళన..
- కాలుష్య నియంత్రణ మండలి నిఘా లేదని ఆరోపణలు.? వ్యర్థాల నిల్వలు, బహిరంగ దహనంపై చర్యలేవి..?
- దుండిగల్ కమిషనర్ తక్షణమే స్పందించాలి.. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ డిమాండ్..
- తాండా వాసులతో వెళ్ళి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్న మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్..

దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 23: పారిశ్రామిక వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించాల్సిన శుద్ధి కర్మాగారం ఎదుటే.. వివిధ కంపెనీలకు సంబంధించిన వ్యర్థాలను బహిరంగంగా డంపింగ్ చేసి దహనం చేస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.. దాదాపు 70-80 ఏళ్ళుగా వేరే గత్యంతరం లేక, ఇతర ప్రాంతాలకు వెళ్ళలేక నివసిస్తున్న తాండా -2 గిరిజనులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ రసాయన వ్యర్థాలు, పలు ఇతర కంపెనీల చెత్తను కాల్చేసి, తాండా వాసులను అనారోగ్యానికి గురిచేస్తున్న కంపెనీలపై తక్షణ చర్యలకు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధి తాండా-2 లోని రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్ కంపెనీ సమీపంలో చెత్తను తగలబెట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, దట్టమైన పొగ పరిసర ప్రాంతాలను కమ్ముకుంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చుట్టుపక్కల పారిశ్రామిక సంస్థల నుంచి వెలువడుతున్న కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న తమకు, తరచూ జరుగుతున్న వ్యర్థాల దహనం మరింత ఆందోళన కలిగిస్తోందని తండావాసులు వాపోతున్నారు.. రాంకీలో శుద్ధి చేయాల్సిన వ్యర్థాలు.. ఆ రాంకీ ఎదుటే బహిరంగంగా దహనం చేయడం స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. వివిధ పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను శుద్ధి ప్రక్రియకు తరలించాల్సి ఉండగా, వాటిని రాంకీ కంపెనీ ఎదుటే డంపింగ్ చేసి దహనం చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.. స్థానిక స్టాండర్డ్ గ్లాస్ కంపెనీకి సంబంధించిన వ్యర్థాలను తీసుకొచ్చి కాల్చుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. అయితే, ఈ వ్యర్థాలు ఏ కంపెనీకి చెందినవి..? వాటి స్వభావం ఏమిటి..? వాటిని ఎవరు అక్కడికి తరలిస్తున్నారు..? దహనానికి ఎవరు బాధ్యులు..? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..

పారిశ్రామిక వ్యర్థాలను, పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో దహనం చేస్తే, వాయు పొల్యూషన్‌తో పరిసరాల కాలనీల ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.. వ్యర్థాలను బట్టి విషపూరిత వాయువులు, సూక్ష్మ రేణువులు వెలువడే అవకాశం ఉందని, తద్వారా క్యాన్సర్ కారక వ్యాధులు ప్రబలుతాయని తాండా వాసులు భయాందోళన చెందుతున్నారు..

### క్యాన్సర్ కారక కాలుష్యంపై ఆందోళన..!

రసాయన పరిశ్రమల వ్యర్థాలు, వాటి నిల్వలు, బహిరంగ దహనం వల్ల వెలువడే పొగలో ఎలాంటి హానికర పదార్థాలు ఉన్నాయనే విషయంపై స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కొన్ని రకాల పారిశ్రామిక వ్యర్థాలను కాల్చినప్పుడు, ఆ పొగతో క్యాన్సర్ కారక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గిరిజనులు భయాందోళన చెందుతున్నారు.. సంబంధిత అధికారులు, దహనం చేస్తున్న వ్యర్థాల నమూనాలను సేకరించి పరీక్షించాలని, పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యతను కొలవాలని, అవసరమైతే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై వైద్య పరీక్షలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. వ్యర్థాల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా..? అనుమతులు లేకుండా నిల్వలు చేస్తున్నారా..? బహిరంగ దహనానికి ఎవరు బాధ్యులు..? అనే అంశాలను శాస్త్రీయ ఆధారాలతో నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.

దుండిగల్ తాండా పరిసరాల్లో ఇప్పటికే పలు రసాయన పరిశ్రమల కార్యకలాపాలు, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై స్థానికుల్లో ఆందోళనలు ఉన్నాయని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఒకవైపు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ఆందోళన చెందుతుంటే,

### కాలుష్య కోరల్లో గిరిజన తండా-2..

మరోవైపు వ్యర్థాలను బహిరంగంగా పారబోసి తగలబెట్టడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు.. తాండా ప్రజలు నివసించే ప్రాంతానికి సమీపంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడంతో పిల్లలు, వృద్ధులు సహా స్థానికులు పొగ ప్రభావానికి గురవుతామనే భయంతో ఉన్నారని తెలిపారు.. దట్టమైన పొగ వ్యాపించే సమయంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గిరిజనులు నివసించే ప్రాంతంలో కాలుష్య నియంత్రణ చర్యలు పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని పేర్కొన్నారు..



నిన్న రాత్రి దుండిగల్ తాండా-2 లోని రాంకీ ఎదురుగా ఈ వ్యర్థాల దహన కాండ..

# అల్వాల్ తహసీల్దార్ రాములుపై విజిలెన్స్ విచారణకు డిమాండ్..?

**-విధులకు గైర్హాజరైనా జీతభత్యాలు పొందుతున్నారంటూ సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు..!**

### హాజరు పట్టిక రికార్డులపై విచారణ జరపాలి..

**తహసీల్దార్ రాములుకు సంబంధించిన హాజరు పట్టికలు, విధుల నిర్వహణకు సంబంధించిన రికార్డులు, మూవ్‌మెంట్ వివరాలు, ఆన్-డ్యూటీ నమోదులపై తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టాలని సొసైటీ డిమాండ్ చేసింది. విచారణలో విధులకు గైర్హాజరైనట్లు తేలితే, నిబంధనల ప్రకారం సంబంధిత కాలానికి చెల్లించిన జీతభత్యాలను రికవరీ చేయాలని కోరింది.. ఈ ఫిర్యాదు ప్రతులను రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఎ), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీఓలకు కూడా పంపించినట్లు సొసైటీ వెల్లడించింది. ఫిర్యాదుపై స్పందించిన ప్రజావాణి నోడల్ అధికారి, నిబంధనల ప్రకారం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు పత్రికా ప్రకటనలో సొసైటీ ప్రతినిధులు తెలిపారు.**

### ప్రజాధనానికి నష్టం కలిగిస్తున్నారంటూ అభ్యంతరం..?

**విధులకు హాజరుకాకుండా ప్రభుత్వ ఖజానా నుంచి జీతభత్యాలు పొందడం ప్రజాధనానికి నష్టం కలిగించే వ్యవహారమని సొసైటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారాన్ని నమ్మకద్రోహం, వృత్తిపరమైన దుష్ప్రవర్తనగా పేర్కొంటూ, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), 2023లోని 198, 255, 316(5), 61 సెక్షన్ల ప్రస్తావనతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోర్కొన్నారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 23:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండల తహసీల్దార్ వి. రాములు విధులకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారనే ఆరోపణలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.. ఈ మేరకు సొసైటీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వి. మధుబాబు (బి.ఏ., ఎల్.ఎల్.బీ.) నేతృత్వంలో ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రికి ఫిర్యాదు అందజేశారు..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులకు హాజరుకావాల్సిన తహసీల్దార్ రాములు కార్యాలయానికి సరిగ్గా రావడం లేదని సొసైటీ సభ్యులు తన ఫిర్యాదులో ఆరోపించారు.. జిల్లా కార్యాలయాల మాన్యువల్ (డిస్ట్రిక్ట్ ఆఫీస్ మాన్యువల్--డివోఎం) ప్రకారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉండగా, ఆయన కార్యాలయానికి గైర్హాజరవుతున్నారని పేర్కొన్నారు.. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన అధికారి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు..




### సంఘం పేరు చెప్పి బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారా..?

తెలంగాణ తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, ఆ హోదా పేరుతో సమయాన్ని గడుపుతూ విధుల నిర్వహణను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలను సొసైటీ లేవనెత్తుతోంది.. తహసీల్దార్ కార్యాలయానికి ఎందుకు రావడం లేదని ప్రజలు, మీడియా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రశ్నించినప్పుడు, తాను కార్యాలయానికి రాకపోయినా ఫైళ్లను పరిష్కరిస్తున్నానని, ఏదైనా సమస్య ఉంటే ఆర్డీఓను సంప్రదించాలని సమాధానమిచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు..

# అమెరికన్ మార్కెట్లోకి తెలంగాణ రైస్...

**హైదరాబాద్, అక్టోబరు 23, పెన్ పవర్:** తెలంగాణలోని రైతులు పండించిన బియ్యం త్వరలో అమెరికా మార్కెట్‌లోకి అడుగుపెట్టనుంది. హనుమకొండ జిల్లా ముల్కనూర్ గ్రామానికి చెందిన రైతులు తమ బ్రాండెడ్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ రైతుల సమష్టి కృషికి ప్రతీకగా నిలిచిన ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఈ దిశగా కీలక అడుగు వేసింది. అమెరికాకు చెందిన హార్వెస్ట్‌లింక్ సహకార సంస్థతో కలిసి అక్కడి మార్కెట్‌లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించింది. తొలి విడతలో 25 టన్నుల బియ్యాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు లభిస్తే నెల రోజుల్లో తొలి సరుకు అమెరికాకు చేరే అవకాశం ఉంది. ముల్కనూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయానికి అవసరమైన అనేక సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటం ఈ సహకార సంఘం ప్రత్యేకత. విత్తనాలు, ఎరువుల నుంచి వ్యవసాయ పరికరాలు, పంట రుణాలు, దిగుబడుల నిల్వ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సదుపాయాలను ఈ సంఘం కల్పిస్తోంది. 1956లో కేవలం 373 మంది సభ్యులతో, రూ.2300 వాటా మూలధనంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 7500 మందికి పైగా సభ్యులతో అభివృద్ధి చెందింది.

రైతులే సభ్యులుగా, యాజమాన్య భాగస్వాములుగా వ్యవహరిస్తుండటంతో సంస్థ కార్యకలాపాల్లో వారికి ప్రత్యక్ష భాగస్వామ్యం లభిస్తోంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఈ సంఘంలో నిరర్థక ఆస్తులు దాదాపు జీరో స్థాయిలో ఉండగా.. ఉద్యోగుల్లో సుమారు 90 శాతం మంది రైతు కుటుంబాలకు చెందినవారే కావటం విశేషం.గ్రామానికి చెందిన

45 ఏళ్ల రైతు బొల్లంపల్లి కుమారస్వామి కుటుంబం మూడు తరాలుగా ఈ సహకార సంఘంతో అనుబంధం కలిగి ఉంది. మూడు ఎకరాల భూమి ఉన్న ఆయన సంఘం పాలకవర్గంలోనూ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రైతులు దళారులపై ఆధారపడకుండా.. వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కారాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. సంఘానికి సొంత గోదాములు ఉండటంతో పంట నాణ్యతను కాపాడుకోవడంతోపాటు, నిల్వ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉందని వివరించారు.పంట సాగుకు ముందే రైతులకు విత్తనాలు అందించడం, పంట చేతికొచ్చిన తర్వాత దిగుబడులను కొనుగోలు చేయడం ఈ సంఘం ప్రధాన సేవల్లో భాగం. కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.200 నుంచి రూ.400 వరకు బోనస్ కూడా అందిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. పంట నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించడం, నిల్వ సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌కు అందించేందుకు సహకరిస్తోంది. పంట రుణాలను సుమారు 7 శాతం వడ్డీతో, మధ్య, దీర్ఘకాలిక రుణాలను 10 శాతం వడ్డీతో అందిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

రుణాల మంజూరులో ఒకరోజులోనే ప్రక్రియ పూర్తయ్యే సదుపాయం ఉందని కుమారస్వామి తెలిపారు. వ్యవసాయ రుణాలతోపాటు పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకూ ఆర్థిక సహకారం అందుతోందని చెప్పారురైతుల సమష్టి భద్రతకు సహకార వ్యవస్థ మంచి మార్గమని పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలు కొంత ఆర్థిక సాయం అందించినప్పటికీ దీర్ఘకాలిక భరోసా కల్పించడంలో రైతు సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

ప్రస్తుతం దేశీయ మార్కెట్లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ వంటి బ్రాండ్లతో బియ్యం విక్రయిస్తున్న ముల్కనూర్ సంఘం ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌పై దృష్టి సారించిందని చెప్పారు. అమెరికాలోని భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజల నుంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్న్?నారు. విదేశీ మార్కెట్లలో దేశీయ ధరల కంటే 10 నుంచి 15 శాతం అధిక ధర లభించే అవకాశం ఉందని సంఘం భావిస్తోంది. ఎగుమతులు విజయవంతమైతే ముల్కనూర్ రైతులకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి రావడంతోపాటు, సహకార వ్యవసాయ సంఘానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశం ఉంది

# టెంపుల్ టూరిజం రెడీ అవుతన్న రోప్ వే...

**హైదరాబాద్, అక్టోబరు 23, పెన్ పవర్:** తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఆధునిక రోప్‌వేలునిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతిష్టాత్మక 'పర్వతమాల' పథకం కింద సుమారు రూ. 1,230 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ రోప్‌వేలు అందుబాటులోకి వస్తే కొండలు, లోయలు, అడవుల అందాలను ఆకాశమార్గంలో రోప్‌వేల ద్వారా కేబుల్ కార్లలో ప్రయాణిస్తూ వీక్షించే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది. ఈ ప్రాజెక్టులో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన నాగార్జునకొండకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో విజయపురి నుంచి లాంచీల ద్వారా మాత్రమే కొండపైకి చేరుకోవాల్సి వస్తోంది. నీటిమట్టం తగ్గడం, ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోప్‌వే నిర్మాణంతో కృష్ణానది అందాలు, నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆకాశమార్గంలో వీక్షించే అవకాశం ఏర్పడనుంది.యాదగిరిగుట్టలోని పెద్దగుట్ట టెంపుల్ సిటీ నుంచి ప్రధాన లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది అమల్లోకి వస్తే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది. అంతేకాక.. వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు తేలికగా కొండపైకి చేరుకునే అవకాశం లభిస్తుంది.కొరియర్ బుక్ చేయండిపెద్దపల్లి జిల్లాలోని చారిత్రక రామగిరి కోటకు కూడా రోప్‌వే నిర్మించనున్నారు. కొండ పాదం నుంచి కోట శిఖరం వరకు సుమారు 2.1 కిలోమీటర్ల మేర కేబుల్ కార్ల సదుపాయం కల్పించాలని ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం దట్టమైన అడవులు, రాతిబాటల గుండా ట్రెక్కింగ్ చేస్తూ కోటపైకి చేరుకోవాల్సి వస్తోంది. రోప్‌వే అందుబాటులోకి వస్తే కాళేశ్వరం, మంథని, రామగిరి ప్రాంతాలను కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది.నల్లగొండలోని హనుమాన్ హిల్ నుంచి సమీప గుట్ట వరకు 1.2 కిలోమీటర్ల మేర పర్యావరణహిత కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది పట్టణ ప్రజలకు కొత్త పర్యాటక ఆకర్షణగా మారనుంది.నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని ఖిల్లా రామాలయానికి రోప్‌వే ఏర్పాటు మరో ముఖ్యమైన ప్రాజెక్టు. అద్భుతమైన రాతి శిల్పకళతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని చేరుకోవడానికి ప్రస్తుతం 150కిపైగా నిటారైన మెట్లు ఎక్కాల్సి వస్తోంది. కొత్త సదుపాయం అందుబాటులోకి వస్తే వృద్ధులు, మహిళలు, ఇతర భక్తులకు దర్శనం సులభతరం కానుంది. పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉంది. ఈ ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్) రూపకల్పన, తదుపరి అనుమతుల ప్రక్రియ కీలకం కానుంది.రాష్ట్రంలో ఇప్పటికే భువనగిరి ఖిల్లా, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పుడు మరో ఐదు ప్రాంతాలకు కొత్త ప్రాజెక్టులు తోడైతే తెలంగాణలో ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి పర్యాటకానికి మరింత ప్రాధాన్యం పెరగనుంది.

# ఉద్యోగాలు వెతకొద్దు.. సృష్టించండి

-3 పేజి తరువాయి

శుక్రవారం జరిగిన 'అప్పా- మా నాన్న జి.డి.నాయుడు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదగడమే కాకుండా.. సాంకేతిక విద్యకు పునాది వేసి..జి.డి.నాయుడుగా ప్రసిద్ధ చెందిన గోపాలస్వామి దొరైస్వామి నాయుడు జీవిత చరిత్రను ఆయన కుమారుడి దృక్పథంలో ప్రసిద్ధ తమిళ రచయిత్రి శివశంకరి రచించారు. ఆ పుస్తకాన్ని ఇసనాక మురళీధర్ తెలుగులోకి అనువదించారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, భారత ఆవిష్కరణల రంగానికి దిక్సూచిగా నిలిచిన జి.డి.నాయుడు శాస్త్రవేత్త మాత్రమే కాదని, గొప్ప వ్యాపారవేత్త, దూరదృష్టి గల మేధావి అని కొనియాడారు. బ్రిటిష్ పాలనలో మోటారు సైకిల్‌పై ఆసక్తితో మొదలైన ఆయన ప్రయాణం.. దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి రవాణా సంస్థ 'యునైటెడ్ మోటార్ సర్వీస్'ను తీర్చిదిద్దే స్థాయికి చేరిందన్నారు. దేశంలో తొలి పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించడం ద్వారా స్వదేశీ విద్యుత్తు మోటార్లు, పండ్లరసం తీసే పరికరాలు సహా ఎన్నో యంత్రాలను రూపొందించిన ఆయన దేశకీర్తిని ప్రపంచానికి చాటారని ప్రశంసించారు. పుస్తకం తొలి ప్రతిని నందమూరి రామకృష్ణ స్వీకరించారు. కార్యక్రమంలో జి.డి.నాయుడు మనవడు, జి.డి.నాయుడు ఛారిటీస్ ట్రస్టీ జి.డి.రాజ్‌కుమార్, పుస్తక సంపాదకుడు గుడిపూడి సుబ్బారావు, అనువాదకుడు ఇసనాక మురళీధర్, సీనియర్ పాత్రికేయుడు మా శర్మ పాల్గొన్నారు.

# గడ్డిపోతారం పారిశ్రామికవాడలో గ్యాస్ లీక్.. ఇద్దరు కార్మికులు మృతి

**సంగారెడ్డి : పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలో విషాదం చోటుచేసుకుంది. సరాక రసాయన పరిశ్రమలో గ్యాస్ లీక్ కావడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. తెల్లవారుజామున పరిశ్రమలోని గ్లాబా బ్లాక్‌లో ఈ ఘటన జరిగినట్లు సమాచారం.

ఈ ప్రమాదంలో సుదర్శన్ రావు (27), బాలాజీ (44) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కార్మికులుగా సమాచారం. సమాచారం అందుకున్న జిన్నారం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. గ్యాస్ లీక్‌కు గల కారణాలు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మూడేండ్లయినా ముచ్చట లేదు.. ఊసే లేని హనుమకొండ కొత్త బస్ స్టేషన్ నిర్మాణం

**హనుమకొండ, : పెన్ పవర్:** వరంగల్ రెండో రాజధాని అని మంత్రులు పదేపదే చెబుతున్న ప్రకటనలకు, అభివృ ద్ధిలో ప్రభుత్వ తీరుకు పొంతన కుదరడం లేదు. రవాణాలో కీలకమైన హనుమకొండ బస్ స్టేషన్ కొత్త భవనం నిర్మాణంలో కాంగ్రెస్ సర్కారు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రతి రోజూ 3 లక్షల మంది రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ కొత్త భవన నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదు. అధికారంలోకి వచ్చి మూడేండ్లు పూర్తవుతున్నా ఒక్క ఇటుకైనా పెట్టలేదు. దీని నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2023 అక్టో బర్లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు మొదలు కాలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మూడేండ్లు పూర్తవుతున్నా దాని ముచ్చటే మరిచింది. పట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు: ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపో వడంతో హనుమకొండ బస్టేషన్ కొత్త భవన నిర్మాణ పనులు మొదలు కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేసే విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తు న్నది. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు లేదు. పాత పనులను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను విడుదల చేయడం లేదు. లక్షల మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయే హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుతం దయనీయంగా ఉన్నది. ఎలాంటి వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది. పడుతున్నారు. మహిళా ప్రయాణికులు అవస్థలు చెప్పలేని విధంగా ఉన్నా యి. టాయిలెట్స్ వసతి లేదు. తాగునీరు అసలే ఉండడంలేదు. పండుగ సమయాల్లో రోజువారీ కంటే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు వస్తుం టారు. బస్సుల కోసం నిల్చునేందుకు వారికి స్థలం సరిపోవడం లేదు. శిథి లావస్థలో ఉన్న ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేసినా ఉపయోగం ఉండ దని, కొత్తది నిర్మిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. వాటి నిర్మాణ పనులు అస్సలు మొదలు కావడంలేదు.రద్దీ ఫుల్.. వసతులు నిల్: హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుత భవనం 1974లో ప్రారంభ మైంది. 16 ఎకరాల విస్తీర్ణం ఉన్నా భవనం చిన్నగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా వసతులు లేవు. 1990లో మరో కొత్త భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రయాణికులు వేల రెట్లు, వందల బస్సులు పెరి గాయి. పార్కింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుత భవనం పెచ్చు లూడి శిథిలావస్థలో ఉన్నది. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1500 బస్సులు వేల సర్వీసులతో 3 లక్షల మంది ప్రయా ణిస్తుంటారు. పండుగ సీజన్లు... సోమవారం, శనివా రాల్లో 350 బస్సులు నడుస్తున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. వరంగల్-హైదరా బాద్ రూట్లో బస్సులు సరిపోకపోవడంతో వందల ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు వెళ్తుంటారు. రద్దీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతు లతో బస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. స్మార్ట్ సిటీలో భాగంగా హనుమకొండ బస్టాండు కొత్త భవనం నిర్మించేలా ఆర్టీసీ ప్రతి పాదనలు సిద్ధం చేసింది. ఆ తర్వాత దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. కొత్త భవన నిర్మాణ పనులను పట్టించుకోవడం లేదు. వసతుల లేమితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

# పదవుల కోసం... వెయిటింగ్.... ఇంకెన్నాళ్లు...

హైదరాబాద్, అక్టోబరు 23, పెన్ పవర్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. గడచిన మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది. కానీ ఇప్పటికి ఆ పార్టీలో జాప్యం.. నిర్లక్ష్యం.. కొనసాగుతూనే ఉన్నాయి.. అసలు ఈ పరిస్థితికి కారణమెవ్వరు.. ఇలానే కొనసాగితే వచ్చే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాగలుగుతుందా.. అసలు ఇంతటి జాప్యం ఎందుకు జరుగుతోంది.. ఇవే ప్రశ్నలు ఇప్పుడు ఆ పార్టీ క్యాడర్లో వినిపిస్తున్నాయి.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు.. కేడర్ కోసం కల్పించాల్సిన అవకాశాల మీద భేటీ నిర్వహించారు. ఎప్పటి మాదిరిగానే భారీ జెండాను తెర ముందుకు తీసుకొచ్చారు. పార్టీ కమిటీ లో నియామకాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్ ల పదవులకు గడువులు ముగియడంతో.. రెన్యువల్ చేయాలని అనుకున్నారు.. ఖాళీ అయ్యే గవర్నర్ కోట ఎమ్మెల్సీలను భర్తీ చేయాలని భావించారు.. సీఎం చాలా విస్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో.. ఇవన్నీ కూడా అమలు అవుతాయని అందరూ అనుకున్నారు. కానీ, ఇవి చర్చలకే పరిమితమవుతాయని.. ఏదో అప్పటికప్పుడు సమావేశాలలో నిర్ణయాలు తీసుకుంటారని.. త్వరలోనే భర్తీ చేస్తామని ప్రకటిస్తారని.. ఆ తర్వాత అడుగు కూడా ముందుకు వేయాలని కార్యకర్తలు చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ పదవుల భర్తీ వ్యవహారం ఇప్పటికీ పూర్తికాలేదు. ఇది ఎప్పటికీ పూర్తికాని ఒక సమస్య లాగా మిగిలిపోయింది. నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం అనేకసార్లు కమిటీలను నిర్ణయించారు అనేక పర్యాయాలు అంతర్గత చర్చ జరిపారు. అధిష్టానం వద్దకు జాబితాలు పంపించారు. అవన్నీ కూడా పంపించినంత వేగంతో వెనక్కి వచ్చేశాయి. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు చాలామంది కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారు. డబ్బులు ఖర్చు పెట్టుకున్నారు. పోలీస్ దెబ్బలు కూడా తిన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని వారు భావించారు. కానీ ఇంతవరకు ఎలాంటి ఉపశమనం కార్యకర్తలకు లభించలేదు. ఒకవేళ కొంతమందికి పదవులు ఇస్తే.. మిగతావారు పార్టీకి దూరమవుతారని.. అసంతృప్తిని రాజేస్తారని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందువల్లే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవడానికి ఇంతకాలం వేచి చూస్తూ ఉందని సమాచారం.సంస్థ గత నియామకాలు మాత్రమే కాదు వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. కానీ పార్టీలో కిందిస్థాయి నాయకులలో ఆ స్థాయిలో కదలిక ఏమాత్రం కనిపించడం లేదు. పట్టభద్రులలో ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉంది. ప్రత్యర్థులు రచిస్తున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కొనే స్థాయి పార్టీకి ఉన్నట్టు కనిపించడం లేదు. గవర్నర్ కోట ఎమ్మెల్సీ సీట్ల భర్తీ కోసం ఇప్పటికే చాలామంది నాయకులు ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారు. ఆశావహులు కూడా ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇన్ని రకాల పరిణామాలు జరుగుతున్నప్పటికీ ఒక్క స్థానం విషయంలో కూడా అధిష్టానం ఏకాభిప్రాయాన్ని ప్రదర్శించలేకపోతోంది..వాస్తవానికి ఒక నిర్ణయం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీలో అనేక రకాలుగా మంతనాలు జరుగుతాయి. సీఎం చేతిలో అధికారం ఉండదు. పీసీసీ అధ్యక్షుడు నిర్ణయాన్ని తీసుకోలేడు. మంత్రులు చెప్పినప్పటికీ మాట చెల్లుబాటు కాదు. మిగతా ప్రజా ప్రతినిధుల విషయంలో కూడా ఇలానే జరుగుతుంది. ప్రతి దానికి అధిష్టానం మాత్రమే ఆమోదముద్ర వేయాలి.. దీనికి తోడు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ.. హై కమాండ్ ఇలా రకరకాల షరతులు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయి. అందువల్లే ఏది త్వరగా అమలు కాదు. ఆచరణలో పడదు. అందువల్లే ఈ సుదీర్ఘ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీని నిలిపివేస్తోంది. అధికారులు ఉన్నప్పటికీ నిర్ణయాధికారం లో దూకుడుతనం లేదు. ప్రతి సమస్యను పరిష్కరించకుండా వదిలేయడం.. కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇలానే జరిగిపోతే మాత్రం ఈ దసరా కాదు.. వచ్చే దసరాకు కూడా పదవుల భర్తీ కాంగ్రెస్ పార్టీలో పూర్తికాదు.

# స్విగ్గీ డెలివరీ బ్యాగుల్లో పట్టుబడిన గంజాయి - ఇద్దరు నిందితులు అరెస్ట్







పోలీసులు అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులు

**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 23):** ఫుడ్ డెలివరీ ముసుగులో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని మహేశ్వరం ఎస్ఓటీ, మంచాల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 1.1 కిలోల గంజాయి, బైక్, డిజిటల్ వేయింగ్ మెషిన్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ కేంద్రంగా గంజాయి కొనుగోలు చేసి, స్విగ్గీ బ్యాగుల ద్వారా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మంచాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రధాన సరఫరాదారుగా అనుమానిస్తున్న ప్రదీప్ కోసం గాలిస్తూ, ఇతరుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఏసీబీ వలలో ఇద్దరు పీఎంకేఎస్‌వై అధికారులు

**భూపాలపల్లి: పెన్ పవర్:** బిల్లులపై 25 శాతం కమీషన్ డిమాండ్ చేల?తూ ఇద్దరు పీఎంకేఎస్‌వై అధికారులుఏసీబీకి దొరికిపోయారు. రూ. 1.62 కోట్ల పనుల బిల్లుల వ్యవహారంలో కాంట్రాక్టర్ నుంచి రూ. 39 లక్షలు లంచండిమాండ్ చేసారు సతీశ్‌రెడ్డి, రాజు. పలుమార్లు ఆన్‌లైన్‌లో నిందితుల ఖాతాలకు నగదు బదిలీ చేయించుకున్నారు. తాజాగా మరో రూ. 1.34 లక్షల బిల్లులోనూ కమీషన్ డిమాండ్ చేసారు. దాంతో
బాధిత కాంట్రాక్టర్ విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు కార్యాలయంలో సోదాలు చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బంధువుల పేరిట ఉన్న సుమారు 40 ఫోన్‌పే ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఘోర బస్సు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛత్తీస్‌గఢ్‌లోని మనేంద్రగఢ్–చిర్మిరి–భారత్‌పూర్ జిల్లాలోని కెల్హారి మార్గం వద్ద దుర్ఘటన జరిగింది. ఓ ప్రైవేట్ బస్సు సెమర్‌మథాని మలుపు వద్ద అదుపు తప్పి, ఓ చెట్టును బలంగా ఢీకొంది. ఘటనసమయంలో బస్సులో 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని సమాచారం. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే చనిపోగా.. మిగతా ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. డ్రైవర్ నియంత్రణకోల్పోవడం వల్లే.. ఈ ప్రమాదం జరిగినట్లు స్పష్టం అయింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, గాయపడ్డ వారికి రూ. 50వేల ఆర్థిక సాయం ప్రభుత్వం ప్రకటించింది.

## కూకట్‌పల్లి లో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** కూకట్ పల్లిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హరిజన సేవా సంఘం కాలనీలో దోమల నివారణ కోసం పెట్టిన పొగ వద్ద మంటలు చెలరేగి, పక్కనే ఉన్న గుడిసెలకు వ్యాపించడంతో గుడిసెలుపూర్తిగా కాలిపోయాయి. పక్కనే ఉన్న కట్టెల షాపునకు మంటలు వ్యాపించడంతో కట్టెల షాపు పూర్తిగా దగ్ధమైయింది. ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బందిఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసారు.

## మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో నాకాబందీ

**హైదరాబాద్ పెన్ పవర్:** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నివారణ, నిఘా పటిష్ఠత, ప్రజల భద్రత లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ సీల్ ఎంలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా 54 నాకాబందీ కేంద్రాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, వివిధ నాకాబందీ కేంద్రాలను సందర్శించి, కొనసాగుతున్న తనిఖీలను సమీక్షించారు. తనిఖీలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# గడ్డిపోతారం పారిశ్రామికవాడ ప్రమాదంపై హరీశ్‌రావు దిగ్భ్రాంతి..

## మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

**సంగారెడ్డి పెన్ పవర్:** జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరాక రసాయన పరిశ్రమలో గ్యాస్ లీక్ అయి ఇద్దరు కార్మికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని హరీశ్‌రావు అన్నారు. నాడు సిగాచి.. నేడు సరాక పరిశ్రమలో ప్రమాదం. గత చేదు అనుభవాల నుండి ఈ ప్రభుత్వం ఏం నేర్చుకోదా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం అమాయక కార్మికుల ప్రాణాలను బలితీసుకుంటోందని అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు ప్రశ్నార్థకంగా మారగా, అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప.. కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించేందుకు మీరు చేస్తున్నదేమిటి అని నిలదీశారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేదెప్పుడు అని కాంగ్రెస్ సర్కార్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. సరాక పరిశ్రమ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి బాధ్యులైన కంపెనీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా చర్యలు పటిష్టం చేయాలన్నారు. ఉపాధి కోసం వచ్చిన అమాయక కార్మికుల ప్రాణాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సిగాచి ఘటనలో ఇంటి పెద్దను కోల్పోయిన 54 మంది కార్మిక కుటుంబాలందరికీ సీఎం స్వయంగా ప్రకటించిన కోటి రూపాయల పరిహారాన్ని ఇప్పటికైనా అందించి మాట నిలుపుకోవాలన్నారు.

# మత్తు మాయలో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

## యువత భవిష్యత్తు బలికావొద్దు.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 23:** ఖమ్మం నగరంలోని టేకులపల్లి 7వ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డి ఐ ఈ టి) ఖమ్మం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల లో జిల్లా పీఈటీ, పీడీ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర మాట్లాడుతూ వెంకటేశ్వర్లు యువత ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తుపై మత్తు పదార్థాల ప్రభావాన్ని వివరిస్తూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం తొలుత సరదాగా ప్రారంభమైనా, క్రమంగా వ్యసనంగా మారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీటి ప్రభావంతో ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఆందోళనలు, సామాజిక సమస్యలు తలెత్తుతాయని వివరించారు. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పాఠ్యాంశాలతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, జీవిత లక్ష్యాలపై అవగాహన కల్పించాలని అన్నారు. యువత క్రీడలు, వ్యాయామం, సృజనాత్మక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వై. చిన్ని, పునాటి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ ఏడుకొండలు, శ్రీరక్ష ఆరోగ్య సేవల సభ్యులు, పీఈటీ, పీడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నార

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బలుగూరి మధు**

**వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**




**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 23:**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కేవీపీఎస్ తదితర సంఘాల నాయకులు ఆందోళన చేపట్టి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బలుగూరి మధు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును పరిరక్షించాల్సిన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించి, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ చర్యల వల్ల బీజేపీకి రాజకీయంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో, ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై స్వతంత్రంగా విచారణ జరిపించాలని నాయకులు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధించి స్పష్టమైన కారణాలను వెల్లడించాలని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు కీలకం: ఎన్నికల కమిషన్ స్వతంత్రత, పారదర్శకతపై తలెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను సమీక్షించి ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ప్రజా సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలపై వచ్చిన ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, రైతు సంఘం ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి తోట పెద్ద వెంకటరెడ్డి, అధ్యక్షులు ధనియాకుల రామన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు, ప్రజానాట్యమండలి ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఏపూరి లింగయ్య, ఏదులాపురం మండల కార్యదర్శి శానం వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు మునిగంటి యాదగిరి, కొట్టే రామయ్య, సీఐటీయూ మండల నాయకులు కస్తాల ఆంటోనీ, ఏటుకూరు ప్రసాదరావు, పుల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు కర్లపూడి వెంకటేశ్వర్లు, దొడ్డా వెంకటప్పయ్య, ఐద్వా పాలేరు డివిజన్ కార్యదర్శి పెండ్యాల సుమతి, నాయకులు నందిగామ నాగరాజు, గుడిపల్లి ఉదయ్, పొన్నెకంటి అనీష్, వెంకటేష్, గోగుల నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాములమ్మ వ్యూహాత్మక మౌనం



**హైదరాబాద్ , అక్టోబరు 23, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో 'రాములమ్మ' విజయశాంతి పేరు వినపడితేనే ఒక రకమైన పవర్‌ఫుల్ పొలిటికల్ ఇమేజ్, పదునైన వ్యాఖ్యలు గుర్తుకొస్తాయి. వెండితెరపై లేడీ అమితాబ్‌గా ప్రసిద్ధి చెందిన ఆమె, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రత్యర్థులపై తనదైన శైలిలో సింహగర్జన చేస్తూ వార్తల్లో నిలిచేవారు. బిఆర్ఎస్, బిజెపిలను దాటుకుని 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గూటికి చేరిన విజయశాంతికి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి గౌరవించింది. అయితే పదవి దక్కిన తర్వాత కూడా గతంలో కనిపించిన ఆ రాజకీయ దూకుడు, నిరంతర క్షేత్రస్థాయి చురుకుదనం ఇప్పుడు లోపించాయనే చర్చ తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో తీవ్రంగా నడుస్తోంది. 2023 ఎన్నికల సమయానికి ముందు బీజేపి వీడి హస్తం గూటికి వచ్చిన విజయశాంతికి ఎమ్మెల్సీ సీటు దక్కడంపై అప్పట్లో పార్టీలోని కొందరు సీనియర్లు, ఏళ్ల తరబడి పనిచేసిన నేతలు అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తం చేశారనే ప్రచారం ఉంది. అయినప్పటికీ అధిష్టానం ఆమెకు ప్రాధాన్యత ఇచ్చి శాసనమండలికి పంపింది. అయితే పదవి లభించిన తర్వాత పార్టీ అధిష్టానం, పీసీసీ సమాయత్తం చేసే కీలక కార్యక్రమాలలో, నిరసనల్లో లేదా ప్రభుత్వ మైలేజ్ ప్రచారాల్లో విజయశాంతి పెద్దగా కనిపించకపోవడం గమనార్హం. పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చే ప్రధాన సభలకు కూడా ఆమె గైర్హాజరవ్వడం వెనుక అంతర్గత అసంతృప్తి ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే విజయశాంతి మౌనం అంటే ఆమె పూర్తిగా రాజకీయాలకు దూరమైనట్లు భావించడానికి వీల్లేదు. పార్టీ వేదికలపై నేరుగా మాట్లాడకపోయినప్పటికీ.. సోషల్ మీడియా ద్వారా ఆమె నిరంతరం క్రియాశీలకంగానే ఉంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, పోలీసు వ్యవస్థలో సవాళ్లు వంటి సున్నితమైన ప్రజా సమస్యలపై ఆమె స్పందిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాఖ్యలు పరోక్షంగా సొంత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకే సూచనలు లేదా ప్రశ్నించే ధోరణిలో ఉండటం కాంగ్రెస్ శ్రేణుల్లో విభిన్న చర్చలకు దారితీస్తోంది. విజయశాంతి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్సీ పాత్రకే పరిమితం కాకుండా, పార్టీలో తనకు తగినంత కార్యనిర్వాహక ప్రాధాన్యత లేదా నిర్ణయాత్మక హోదా దక్కలేదనే భావనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ యంత్రాంగంతో ఆమెకు స్పష్టమైన సమన్వయ లోపం ఉందా, లేక తనకు తానుగా ఒక డిస్టెన్స్ మెయింటెన్ చేస్తున్నారా అనే ప్రశ్నలకు ఇప్పటివరకు అధికారికంగా ఆమె నుంచి సమాధానం రాలేదు. దీంతో ఆమె హాజరు కాకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ముగింపుగా చెప్పాలంటే.. విజయశాంతి పాటిస్తున్న ఈ నిశ్శబ్దం కేవలం తాత్కాలిక వ్యూహాత్మక విరామమా లేక కాంగ్రెస్ పార్టీ తీరుపై నిశ్శబ్ద నిరసనా అనేది త్వరలోనే తేలనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల పాలన పూర్తి చేసుకుని స్థానిక పోరుకు సిద్ధమవుతున్న తరుణంలో.. రాములమ్మ మళ్లీ ఎప్పుడు తన గళాన్ని విప్పుతారు, ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోబోతున్నారు అనేది రానున్న రోజుల్లో స్పష్టత రానుంది.

# విజయనగరం జడ్పీ రేసులో కిమిడి.. చిన్న శ్రీనుకు మళ్లీ షాక్ తప్పదా?




**విజయవాడ, అక్టోబరు 23, పెన్ పవర్:** విజయనగరం జడ్పీ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. ఈ పదవిని ఆశించి పార్టీలోకి వచ్చిన మాజీ జడ్పీ చైర్మన్ చిన్న శ్రీనుకు రిజర్వేషన్ అనుకూలించపోగా, ఆయన కుమార్తె సిరి సహస్రకు జిల్లా పరిషత్ అధ్యక్ష పీఠం దక్కుతుందా? లేదా? అనే ఉత్కంఠ నెలకొంది. చిన్న శ్రీను కుటుంబానికి జడ్పీ సీటు ఇస్తామనే హామీతోనే టీడీపీలో చేర్చుకున్నారని ప్రచారం జరిగింది. ఇదే సమయంలో విజయనగరం మేయరుగా చిన్న శ్రీను కుమార్తె సిరిసహస్ర పోటీ చేస్తారని ఊహాగానాలు వ్యాపించాయి. అయితే విజయనగరంలో సిరిసహస్రకు ఓటు లేకపోవడం వల్ల ఆమె జడ్పీ రేసులోకి వచ్చారని చెబుతున్నారు. అయితే ఇప్పుడు సిరిసహస్రకు పోటీగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోడలు సంధ్య రంగంలోకి దిగడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్ష పదవిపై మాజీ చైర్మన్ చిన్న శ్రీనుకు మోజు ఎక్కువని చెబుతారు. రాజకీయంగా ఆ కుటుంబానికి ఎన్ని పదవులు ఉన్నప్పటికీ జిల్లా పరిషత్ చైర్మన్ సీటు కావాలని పట్టుబడుతుంటారని చెబుతున్నారు. రిజర్వేషన్ అనుకూలించినా, లేకపోయినా జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఎవరు ఉన్నా, తెరవెనుక పెద్దరికం అంతా చిన్న శ్రీనే చేసేశారన్న విమర్శలు ఉన్నాయి. 2006 నుంచి ఇప్పటివరకు జడ్పీపై చిన్నశ్రీను పెద్దరికమే నడిచిందని అంటున్నారు. 2014 – 19 మధ్య కాలంలో తప్ప మిగిలిన సమయంలో కాంగ్రెస్, వైసీపీ పార్టీలకు చెందిన నాయకులే జిల్లా పరిషత్ చైర్మన్లుగా పనిచేయడం, ఆ సమయంలో చిన్న శ్రీను ఆ పార్టీలో కీలకంగా ఉండటంతో జడ్పీ పగ్గాలు తన చేతిలో ఉంచుకునేవారని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో 2021 ఎన్నికల్లో ఆయనే స్వయంగా పోటీ చేసి చైర్మను పీఠం అధిష్టించారు. ఇక తాజా ఎన్నికల్లో మరోసారి ఈ సీటు ఆశించినా రిజర్వేషన్ అనుకూలించలేదని చెబుతున్నారు. దీంతో తన కుమార్తె సిరిసహస్రను తెర్లాం జడ్పీటీసీగా పోటీకి పెట్టారని అంటున్నారు. అయితే జిల్లా రాజకీయాల్లో ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే చిన్న శ్రీను ఆశలు నెరవేరే పరిస్థితి ఉందా? అన్న చర్చే ఎక్కువగా నడుస్తోంది. చిన్నశ్రీను తన కుమార్తెను ఎవరూ ఊహించని విధంగా బొబ్బిలి నియోజకవర్గం నుంచి బరిలోకి దింపగా, ఆయనకు పోటీగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు తన కోడలు సంధ్యను పోటీకి పెట్టినట్లుగా ప్రచారం జరుగుతోంది. చిన్నశ్రీను సొంత నియోజకవర్గంగా భావిస్తున్న చీపురుపల్లితోపాటు రాజాం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కిమిడి కళావెంకటరావు ప్రాబల్యం ఎక్కువగా ఉండటంతో ఆయన కోడలు సంధ్య జిల్లా అధ్యక్ష పదవికి హాట్ ఫేవరెట్ అంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీలో సీనియర్ కావడం, మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల జడ్పీ పీఠం కోసం కళా ఒత్తిడి చేసే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో చిన్న శ్రీను కుమార్తె పేరు సందిగ్ధంలో పడుతోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**భారీగా పోటీ**

విజయనగరం జిల్లాలో ఈ సారి జడ్పీ చైర్మన్ పోస్టును చాలా మంది నేతలు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నిర్ణయం ఏ విధంగా ఉంటుందనే ఉత్కంఠ ఎక్కువ అవుతోంది. ప్రధానంగా మాజీ చైర్మను చిన్న శ్రీను కుమార్తెకు ఈ పదవి ఇస్తారని తొలి నుంచి ప్రచారం జరిగినా, ప్రస్తుతం జిల్లా నుంచి పలువురు సీనియర్లు తమ కుటుంబ సభ్యులతో నామినేషన్లు వేయడంతో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోడలు నామినేషన్ వేయడంతో రాజకీయ సమీకరణాలు అనూహ్యంగా మారుతున్నాయని అంటున్నారు. ఇదే సమయంలో మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తన కుమార్తె చంద్రకళతో నామినేషన్ వేయించడం కూడా చర్చకు తావిస్తోంది. నెల్లిమర్ల ఎమ్మెల్యే టికెట్ ఆశించిన బంగార్రాజు పొత్తుల్లో భాగంగా త్యాగం చేయడంతో జడ్పీ చైర్మన్ సీటు ఆశిస్తున్నట్లుగా చెబుతున్నారు. మరోవైపు నెల్లిమర్ల నియోజకవర్గానికే చెందిన మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ భార్య కంది రమాదేవి సైతం చైర్పర్సన్ సీటు ఆశించడంతో ఉత్కంఠ పెరుగుతోంది. కంది చంద్రశేఖర్ గత ఎన్నికల్లో విజయనగరం లోక్ సభ సభ్యుడిగా పోటీకి సిద్ధమవగా, చివరి క్షణంలో అధిష్టానం తప్పించిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే సస్పెన్స్ ఎక్కువవుతోంది.

# ఇది బొత్స బ్రాండ్.. జడ్పీ ఎన్నికల్లో నలుగురు కుటుంబ సభ్యులకు టికెట్లు!



**విజయవాడ, అక్టోబరు 23, పెన్ పవర్:** విపక్షం వైసీపీలో తనకు తిరుగు లేదని సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి నిరూపించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సొంత కుటుంబం నుంచి నలుగురిని జడ్పీటీసీలుగా బరిలోకి దింపారు. బొత్స కుమార్తె అనూషతోపాటు కోడలు పూజిత, చెల్లెలు లక్ష్మి, తమ్ముడి కుమారుడు చైతన్య నాలుగు వేర్వేరు మండలాల నుంచి జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు వేయడం హాట్ టాపిక్ అవుతోంది. జడ్పీ చైర్ పర్సన్ అభ్యర్థిగా తన కుమార్తె అనూష ఉంటుందని బొత్స ఇదివరకే ప్రకటించారు. ఈ ప్రకటన ఆయన కుటుంబంలో తీవ్ర దుమారం రేపింది. అయినప్పటికీ ఆ ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లే బొత్స సంకేతాలు పంపుతున్నారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం బలంగా ఉన్న సమయంలో రాజకీయంగా ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ విజయనగరం జిల్లాలో గెలిచి తీరుతామని బొత్స ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణులలో ధైర్యం నింపేందుకు తన కుటుంబ సభ్యులనే ముందుకు తెచ్చారని అంటున్నారు.

జడ్పీ ఎన్నికల్లో బొత్స కుటుంబం నుంచి నలుగురు ఒకేసారి పోటీ చేయడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. జిల్లాలో మొత్తం 27 మండలాలు ఉండగా, బొత్స మూడు నియోజకవర్గాల పరిధిలో నాలుగు చోట్ల తన కుటుంబ సభ్యులను పోటీకి పెట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. తన సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో గరివిడి మండల జడ్పీటీసీ అభ్యర్థిగా కోడలు పూజితను పోటీకి పెట్టారు. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థిగా సీనియర్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోడలు సంధ్య పోటీ చేస్తున్నారు. దీంతో గరివిడి జడ్పీటీసీ ఎన్నిక వేడి పుట్టిస్తోంది. మరోవైపు బొత్స చెల్లెలు లక్ష్మిని కూడా సొంత నియోజకవర్గంలోని గుర్ల నుంచి పోటీకి పెట్టారు బొత్స. దీంతో చీపురుపల్లి నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా బొత్స పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండగా, అందులో రెండు చోట్ల తన కుటుంబ సభ్యులను పోటీకి పెట్టడం ద్వారా, ఇటీవల టీడీపీలో చేరిన తన మేనల్లుడు చిన్న శ్రీనుకు చెక్ చెప్పేలా బొత్స వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని విశ్లేషిస్తున్నారు.

ఇక బొత్స తమ్ముడు కుమారుడు చైతన్య నెల్లిమర్ల మండలంలోని పూసపాటిరేగ జడ్పీటీసీగా పోటీ చేస్తున్నారు. ఈయన చాలాకాలంగా నెల్లిమర్ల నియోజకవర్గంపై దృష్టిపెట్టారు. అక్కడ ఇన్నాళ్లు తమ కుటుంబానికే చెందిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కారణంగా చైతన్య వెనక్కి తగ్గాల్సివచ్చిందని చెబుతున్నారు. ప్రస్తుతం బడ్డుకొండ వైసీపీ నుంచి బయటకు వెళ్లిపోవడంతో చైతన్యకు లైన్ క్లియర్ అయిందని అంటున్నారు. మరోవైపు ఇటీవల భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న బొత్స కుమార్తె అనూష సైతం జడ్పీటీసీ ఎన్నికల బరిలో దిగడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. వాస్తవానికి అనూష జడ్పీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తారని బొత్స గత ఆగస్టులోనే ప్రకటించారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎక్కడో ఒక చోట ఆమెను బరిలోకి దించి గెలిపించాలని భావించారని చెబుతున్నారు. అయితే ఇప్పుడు మాజీ జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను పార్టీ మారడం, ఆయన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్న అనుమానంతో అనూషను గజపతినగరం నియోజకవర్గంలోని బొండపల్లి నుంచి పోటీకి పెట్టినట్లుగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విధంగా కుటుంబం నుంచి నలుగురిని పోటీకి పెట్టిన బొత్స వైసీపీలో తన నిర్ణయమే ఫైనల్ అన్న సంకేతాలను మరోసారి పంపారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బొత్స నిర్ణయాన్ని వ్యతిరేకించలేని వాతావరణం కూడా ఉండటం ఆయనకు కలిసివచ్చిందని అంటున్నారు. నిజానికి బొత్స ఏ పార్టీలో ఉన్నప్పటికీ తన కుటుంబ సభ్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తారని చెబుతుంటారు. గతంలో కాంగ్రెస్ లో పనిచేసినప్పుడు కానీ, ప్రస్తుతం వైసీపీలో బొత్స కుటుంబానికి చెందిన ముగ్గురు లేదా నలుగురికి చట్టసభలకు పోటీ చేసే అవకాశం దక్కేది 2024 ఎన్నికల్లో మొత్తం నలుగురు పోటీ చేయగా, అందరూ ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీలో ఆయన ప్రభావం ఏ మాత్రం తగ్గలేదని నిరూపించేలా ప్రస్తుతం నలుగురు కుటుంబ సభ్యులను పోటీకి పెట్టడాన్ని చూపుతున్నారు.

# ఒక్క వార్నింగ్ తో నేతల తిప్పలు

**తిరుపతి, అక్టోబరు 23, పెన్ పవర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ చేసిన వ్యూహాత్మక తప్పిదమే ఇప్పుడు ఈ ఘర్షణలకు కారణమవుతున్నాయి. ఆయన పోటీ చేయాలని ఒక్క పిలుపు ఇచ్చి ఊరుకుంటే సరిపోయేది. ఏకగ్రీవమయితే వచ్చేఎన్నికల్లో టిక్కెట్లు కూడా దక్కవని ఇచ్చిన వార్నింగ్ తోనే కూటమి నేతలు అప్రమత్తమయ్యారని వైసీపీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పార్టీ నాయకులను హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలు మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలు రాష్ట్రంలో తీవ్ర చర్చకు దారితీశాయి. జగన్ వ్యూహం తప్పుగా మారిందా లేదా అనే అంశంపై రాజకీయవర్గాల్లో భిన్నమైన విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మౌనంగా ఉండి పోటీ చేయాలని మాత్రమే చెప్పి ఉంటే ఇంతటి ఉద్రిక్తతలు నెలకొని ఉండేవి కావన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఎన్నికల షెడ్యూల్‌విడుదలకు ముందు జరిగిన పార్టీ సమావేశాలలో జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు మరియు నేతలకు “స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలు జరగడానికి వీల్లేదు” అని కఠినమైన

వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ ఏదైనా స్థానంలో పోటీ పెట్టకుండా కూటమి అభ్యర్థుల ఏకగ్రీవానికి సహకరిస్తే, ఆ ఇన్‌చార్జ్‌లకు భవిష్యత్తులో ఎమ్మెల్యే సీట్లు కూడా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల్లోధైర్యం నింపేందుకు మరియు ప్రతి సీటులోనూ పోటీ గట్టిగా ఉండాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో నియోజకవర్గాల ఇన్ ఛార్జులు తెగించి మరీ బరిలోకి దిగారు. దీంతో దాడులు –ప్రతి దాడులుజరిగాయి. అదే సమయంలో కూటమి నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అసలు నామినేషన్లు వేయకుండా అడ్డుకుని అధికారంలో తాము ఉన్నామని జగన్ కు గుర్తు చేసినట్లయింది. ఇది సాధారణ ఎన్నికలు కావన్నది జగన్ విస్మరించారు. జగన్ హెచ్చరికల అనంతరం పులివెందుల, పుంగనూరు, రాయచోటి, మైదుకూరు వంటి వైసీపీకి బలమైన కోటలుగా ఉన్న ప్రాంతాలలో సైతం పలు

మున్సిపాలిటీలు, వార్డులు కూటమి పరమవబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి విశ్లేషకులు చెప్తున్న ప్రధాన కారణాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల ఖర్చంతా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరియుఅభ్యర్థులే భరించాలని, పార్టీ నుండి ఎలాంటి ప్రత్యేక ఆర్థిక సహాయం ఉండదని జగన్ ముందే తేల్చిచెప్పడం వల్ల చాలామంది కొంత నిరాశలో పడ్డారు. తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండాకూటమి ప్రభుత్వం, పోలీసులు అడ్డుకున్నారని, నామినేషన్ పత్రాలను చింపేస్తూ అరాచకాలకు పాల్పడ్డారని జగన్ స్వయంగా ఆరోపించారు. దీనిపై ఆయన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మరియు గవర్నర్‌ను

కలిసి ఫిర్యాదు చేశారు. నామినేషన్ల ప్రక్రియలో జరిగిన గొడవలు మరియు అభ్యర్థులను అడ్డుకున్న అంశాలపై వైఎస్సార్సీపీ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. అయితే ఇంతకీ జగన్ సాధించిందేందన్నప్రశ్న మాత్రం నేతల్లో వ్యక్తమవుతుంది

**మారని నేతల తీరు**

పరిషత్ ఎన్నికల్లో తీరు మారలేదు. హింసాత్మక ఘటనలు జరిగాయి. అనేక చోట్ల నామినేషన్ల పత్రాలను ప్రత్యర్థుల నుంచి తీసుకుని చించేశారు. పోలీసులు చేతులెత్తేశారు. ఇలాంటి ఘటనలు కూడా ఎక్కువరాయలసీమలోనే జరిగాయి. కడప జిల్లాలో నిన్న పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఒక్క నామినేషన్ కూడా వేయలేక పోయింది. సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని వైసీపీ

నేతలు ఆరోపిస్తున్నారు. జడ్పీ ఎన్నికల్లోనూ అదే తీరు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. టీడీపీ, వైసీపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నా ఎన్నికల ప్రక్రియ పూర్తిగా అపహాస్యానికిలోనయిందనే చెప్పాలి. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా పోలీసులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలకు టీడీపీ నేతలు తీవ్రంగా స్పందించారు. వైసీపీ నేతలే దాడులకు తమపైకి దిగుతూ ఎదురుదాడికిదిగుతు న్నారని అంటున్నారు కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల సమయంలో ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో విపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం లేదా బలవంతపుఏకగ్రీవాలు చేసుకోవడం వంటి అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తుంటాయి. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగాలని మరియు హింసకు తావులేకుండా చూడాలని ఉన్నతన్యాయస్థానాలు ఆదేశించినప్పటికీ,ం

క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోవడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. పోలీసులు అభ్యర్థులకు భద్రత కల్పించాలని చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని అన్నారు. కడప, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లో జరిగిన ఘటనలు మరోసారి ప్రజలను నివ్వెర పర్చేలా చేశాయి. ఆంధ్రప్రదేశ్ లో రెండు పార్టీల కార్యకర్తలు బాహాబాహీకిదిగుతుండటంతో పోలీసులు కూడా అదుపు చేయలేకపోతున్నారు. సిబ్బంది కొరత కూడా ఇబ్బందిగా మారిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలనామినేషన్ల స్వీకరణ నిన్న ప్రారంభమయినా పలుచోట్ల ఉద్రిక్తతలు, ఘర్షణల మధ్య హింసాత్మకంగా ప్రారంభమైంది. అధికార కూటమి, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పలు జిల్లాల్లో తీవ్రఘర్షణలు చోటుచేసుకున్నాయి. నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో హింస జరుగుతోందంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పైసుప్రీంకోర్టు నిన్న కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేయలేకపోయిన అభ్యర్థుల ఫిర్యాదులను పరిశీలించి, అవసరమైతే నామినేషన్ల గడువును 48 గంటల పాటు పొడిగించేలా నిర్ణయంతీసుకోవాలని ఏపీ ఎన్నికల సంఘానికి సూచించింది. అభ్యర్థులు నేరుగా జిల్లా కలెక్టర్ల వద్ద కూడా నామినేషన్లు సమర్పించేలా చర్యలు చేపట్టాలని పేర్కొంది. ఈ గొడవల నేపథ్యంలో తుది అభ్యర్థుల జాబితావిడుదలను కోర్టు అక్టోబర్ 25 వరకు పొడిగించింది

# కోటియాలో కొత్త పంచాయితీ

**శ్రీకాకుళం, అక్టోబరు 23, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ – ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లోని కోటియా సరిహద్దు పంచాయతీ సరికొత్త రాజకీయ, సామాజిక ఆందోళనలకు వేదికగా మారింది. కోటియా పరిధిలోని గ్రామాల్లో ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘంఎన్నికల నిర్వహణకు సమాయత్తమవుతున్నట్లు చేసిన ప్రకటనతో సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒడిశాకు చెందిన పలు రాజకీయ పార్టీలు, స్థానిక గిరిజన సంఘాలు ఏపీ ప్రభుత్వ చర్యలనునిరసిస్తూ ఆంధ్రా గో బ్యాక్ నినాదాలతో హోరెత్తిస్తున్నాయి. ఈ పరిణామంపై ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోనిఎన్డీయే ప్రభుత్వ మనుగడకు ఏపీలోని చంద్రబాబు నాయకత్వంలోని అధికార టీడీపీ మద్దతు కీలకంగా మారడం వల్లే, ఒడిశాలోని ప్రస్తుత బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్ర సార్వభౌమత్వాన్ని తాకట్టుపెడుతూ మౌనం వహిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. అసలు ఈ సరిహద్దు పోరుకు మూలాలు స్వాతంత్ర్యానికి పూర్వమే బలంగా పడ్డాయి. 1936లో దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఒడిశాఏర్పాటైనప్పుడు.. పూర్వపు జైపూర్ జమీందారీ, కొరాపుట్ పరిధిలోని పొట్టంగి తాలూకా కింద ఉన్న కోటియా ప్రాంతం తమదేనని ఒడిశా ప్రతిపాదిస్తోంది. అయితే, 1953లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచివిడివడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయం నుంచి.. 28 గ్రామాలున్న ఈ కోటియా పంచాయతీలోని 21 గ్రామాలు తమ పరిధిలోని విజయనగరం ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు తాలూకాకిందకే వస్తాయని ఆంధ్రప్రదేశ్ బలంగా వాదిస్తోంది. ఈ వివాదం దశాబ్దాలుగా తేలకపోవడంతో 1968లోనే ఇరు రాష్ట్రాలు సుప్రంకోర్టు గడప తొక్కాల్సి వచ్చింది. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే.. కోటియాగ్రామాలపై ఆంధ్రప్రదేశ్ మొదటి నుంచీ పక్కా అధికారిక , ల్యాండ్ రికార్డుల ఆధారాలతో వాదిస్తూ వస్తోంది. ఈ గ్రామాల్లో నివసించే మెజారిటీ ప్రజలు తెలుగు భాషతో పాటు స్థానిక గిరిజన మాండలికాలుమాట్లాడటం ఏపీకి సానుకూలాంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏపీ అధికారికంగా వారికి రేషన్ కార్డులు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు ఇస్తూ, విద్యుత్, రహదారుల నిర్మాణంతో పాటుసంక్షేమ పథకాలను చేరవేస్తోంది. సాలూరు అసెంబ్లీ, అరకు లోక్‌సభ స్థానాల పరిధిలోనే ఓటింగ్ నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యంలో స్థానిక గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడటం రాజ్యాంగబద్ధమైనబాధ్యతని ఏపీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. 1968లో దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఇరు రాష్ట్రాలను యథాతథ స్థితి పాటించాలని ఆదేశించింది. అనంతరం 2006లో తుదిర్పునిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దుల విభజన అంశం న్యాయస్థానాల పరిధిలోనిది కాదని, పార్లమెంట్ మాత్రమే చట్టం ద్వారా తేల్చాలని స్పష్టం చేసింది. అయినప్పటికీ, 2021లో ఏపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించగా ఒడిశా సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేసింది. ఆ తర్వాత ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలు, సంయుక్తకమిటీల ఏర్పాటు , ఇటీవల ఒడిశా నియమించిన 16 మంది సభ్యుల కోటియా కమిటీ అధ్యయనాలు జరిగినప్పటికీ సమస్య మాత్రం మొదటికొచ్చింది. ప్రస్తుతం కోటియా పంచాయతీ గిరిజనుల జీవితంరెండు రాష్ట్రాల ద్వంద్వ పాలన మధ్య నలిగిపోతోంది. ఇక్కడి ప్రజలు ఏపీ, ఒడిశా రెండు ప్రభుత్వాల నుంచి రేషన్, పింఛన్లు, ఇళ్లు పొందుతూ రెండు రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఓట్లు వేస్తున్నారు. ఒకరి కంటేమరొకరు ఎక్కువ సంక్షేమాన్ని అందిస్తామంటూ ఇరు రాష్ట్రాల అధికారులు పోటీ పడుతున్నప్పటికీ, సరిహద్దు వివాదం వల్ల శాశ్వత అభివృద్ధి పనులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన ఇక్కడమూలపడిపోతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఈ సెంటిమెంట్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం పరిపాటిగా మారింది. రాజకీయ విమర్శలు, ప్రాంతీయ సెంటిమెంట్లను పక్కనబెట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది.

# వైసీపీకి అనుకూలంగా ఎబీవీ...




**విజయవాడ, అక్టోబరు 23, పెన్ పవర్:** మాజీ ఐపీఎస్ అధికారి ఏ బి వెంకటేశ్వరరావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇటీవల కాలంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. సీనియర్ అధికారిగా ఆయనకు ప్రజా సమస్యల మీద అవగాహన ఉంది. కాకపోతే ఆయన మాట్లాడుతున్న తీరు విచిత్రంగా.. విడ్డూరంగా ఉంది. ఒక ముక్కలో చెప్పాలంటే ఆయన ప్రకటించిన పార్టీ.. వ్యవహరిస్తున్న తీరు అచ్చం ఫ్యాన్ పార్టీ తరహాలోనే ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికల నేపథ్యంలో విజయవాడ మేయర్ పదవికి ఆయన బరిలోకి దిగారు. ఇది సమయంలో అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో మీడియా ముందు మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతున్న మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని మరో విధంగా చూపిస్తున్నాయి. వాస్తవానికి విలేకరుల సమావేశంలో చాలా హుందాగా మాట్లాడాల్సిన ఆయన.. తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడారు. ఇప్పటివరకు ఒక విశ్రాంతి అధికారిగా ఆయనకు ప్రజల్లో ఉన్న గౌరవం కాస్త తగ్గిపోయింది.. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడిన ఆయన తన భాషను.. తన బాడి లాంగ్వేజ్ ను పూర్తిగా వైసిపికి అనుకూలంగా ప్రదర్శించడం విశేషం. ఒకరకంగా ఆయన మాట్లాడుతున్న ప్రతి మాట తాడేపల్లి ప్యాలస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ లాగా ఉంది. వైసిపి నాయకులకు ప్రతి సందర్భంలోనూ చంద్రబాబును కించపరచడం అలవాటు. చంద్రబాబు ప్రస్తావన లేకుండా వారు మాట్లాడారు.. ఏబీ వెంకటేశ్వరరావు కూడా అలానే మాట్లాడడం విశేషం. అప్పట్లో వర్షాలు వచ్చినప్పుడు

చంద్రబాబు ఇల్లు మునిగిపోయిందని.. ఆ సమయంలో ఆయన బస్సులో ఉన్నారట. వాస్తవానికి వర్షాలు వచ్చినప్పుడు చంద్రబాబు ఇల్లు మునిగిపోలేదు. పైగా వరదలు చోటు చేసుకున్నప్పుడు అందరితోపాటు చంద్రబాబు కూడా బస్సులో ఉన్నారు. ఇలాంటి మాటలు వైసీపీ నాయకులు మాట్లాడుతారు. కాకపోతే ఏబీ వెంకటేశ్వరరావు వైసీపీకి నాయకులను మించిన స్థాయిలో మాట్లాడటం విశేషం. ఇక స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించి వైసిపి సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించింది. అయితే వైసిపి తన రాజకీయాలకు అనుకూలంగా మైండ్ గేమ్ ఆడింది. అయితే వైసీపీ చేసిన ట్వీట్ లను ఏబీ వెంకటేశ్వరరావు తన ఖాతాలో రీ ట్వీట్ చేయడం విశేషం. రాజకీయాల్లో ఎవరికైనా సరే ఒక గెస్ట్ ఆఫ్ హానర్ అనేది ఉంటుంది. దాని ప్రదర్శించాలి కూడా. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ బి వెంకటేశ్వరరావు ను సర్వీస్ నుంచి సస్పెండ్ చేసింది. పెన్షన్ నిలిపివేసింది. తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో ఆయనకు టిడిపి అండగా నిలిచింది. న్యాయపోరాటం జరుగుతున్నప్పుడు నైతిక స్థయిర్యాన్ని అందించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఏబీ వెంకటేశ్వరరావు సర్వీసు వివాదాలను పరిష్కరించింది. బకాయిలను విప్పించింది. ఆయన స్థాయికి తగ్గట్టుగా నామినేటెడ్ పోస్ట్ కూడా ఇచ్చింది.. అయితే ఇంతటితో ఏబి వెంకటేశ్వరరావు సంతృప్తి పడలేదు. అధికార దాహం ఆయనను నిలవనీయలేదు. పైగా అత్యాశతో ఆయన ఇంకా పెద్ద పదవి కావాలని కోరుకున్నారు. నామినేటెడ్ పదవిని కూడా వదులుకొని చివరికి ఇలా స్థాయిని తగ్గించుకున్నారు. నమ్మిన వారికి వెన్నుపోటు పొడిచే విధానాన్ని ఆయన అడుగడుగునా చాటుకుంటున్నారు.. ఇక ఏ బి గతాన్ని ఒకసారి పరిశీలిస్తే.. చంద్రబాబును రాజకీయంగా ఇబ్బంది పెట్టే వ్యవహారాలను అనేకం సాగించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రానికి సంబంధించి ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఏబీ ఉన్నారు. ఆ సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు జరిగినప్పుడు.. ఎలాంటి ఇంటలిజెన్స్ ఉపయోగించారు ఇప్పటికే తెలియదు. నాటి ఘటనను గుండెపోటుగా చిత్రీకరించి వైసిపి ఆడిన పొలిటికల్ గేమ్ ను అంచనా వేయడంలో ఏబి అట్టర్ క్లాస్ అయ్యారు. ఆయన నిర్లక్ష్యం వల్ల చంద్రబాబు తలవంచుకోవలసి వచ్చింది. డిఫెన్స్ మోడ్ లో పడాల్సి వచ్చింది. అయినప్పటికీ చంద్రబాబు ఎటువంటి కక్ష సాధింపులకు దిగలేదు. ఏబి కి అగ్ర తాంబూలం అందించారు. అటువంటి ఏబి ఇప్పుడు పొలిటికల్ లబ్ధి కోసం చంద్రబాబు ప్రభుత్వం మీద ఈ స్థాయిలో విషం చిమ్మడం విశేషం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# చంపేస్తారా నన్ను..? ఎస్ఐతో విడదల రజిని వాగ్వాదం.. కిందపడిపోయిన మాజీ మంత్రి



జడ్పీ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతల మధ్య ముగిసింది. నామినేషన్లకు చివరి రోజు కావడంతో పలుచోట్ల వైసీపీ నేతలు గృహ నిర్బంధాలను ఛేదించుకుని బయటకు వచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజినిని పోలీసులు అడ్డుకున్నారు. మూడు రోజులుగా గృహ నిర్బంధంలో ఉన్న రజినిని కలిసేందుకు ఎడ్లపాడు జడ్పీటీసీ అభ్యర్థి పందుల బుల్లబ్బాయి ఆమె ఇంటికి వెళ్లారు. దాంతో రజిని ఇంటి నుంచి బయటకు వస్తుండగా, అక్కడ విధుల్లో ఉన్న ఎస్ఐ ప్రియాంక అడ్డుకున్నారు. ఈ సమయంలో ఇద్దరి మధ్య తోపులాట చోటుచేసుకోగా, మాజీ మంత్రి విడదల రజిని కింద పడిపోయారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను వైసీపీ ఎక్స్ లో షేర్ చేసింది. ఖాకీల కర్కశత్వం ప్రదర్శించారని మండిపడింది.నామినేషన్ల సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకున్నాయని చెబుతున్నారు. దీంతో ఘర్షణలకు కారణమవుతున్నారనే ఆరోపణలతో వైసీపీ నాయకులను పోలీసులు హౌసు అరెస్టులు చేశారు. చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజిని కూడా మూడు రోజులుగా ఇంట్లోనే ఉండిపోయారు. ఇక చివరి రోజు అయిన శుక్రవారం ఆమె చేతుల మీదుగా బి.ఫారం తీసుకోవాలనే ఆలోచనతో ఎడ్లపాడు జడ్పీటీసీ అభ్యర్థి రజిని ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ఎస్ఐ ప్రియాంక అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. దీంతో మాజీ మంత్రి రజిని కింద పడిపోగా, చేతికి స్వల్ప గాయమైంది. అయితే రజిని కింద పడిన చోట షార్ప్ ఎడ్జ్ ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. కాగా, కింద పడిపోయిన రజిని వెంటనే తేరుకుని నన్ను చంపేస్తారా? ఎవరు పంపించారు నిన్ను అంటూ ఎస్ఐపై మండిపడ్డారు.దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమ పార్టీ నేత పట్ల పోలీసులు ఖర్కశంగా వ్యవహరించారని ఆరోపిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్తలు ఫైర్ అవుతున్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలా భక్షకుల్లా మారి దాడులకు పాల్పడుతుంటే.. ఇక ప్రాణాలు కాపాడేది ఎవరు అంటూ వైసీపీ ఎక్స్ లో ప్రశ్నించింది. ఈ సంఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత జవాబు చెప్పాలని నిలదీసింది. మరోవైపు నామినేషన్ల దాఖలు చేసే సమయంలో భద్రతా పరమైన ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీసు రక్షణ మధ్య నామినేషన్లు వేయిస్తామని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేతా ఆదేశాలు జారీ చేశారు. అయితే చాలాచోట్ల తమ నామినేషన్ సమర్పించేందుకు అనుకూలమైన వాతావరణం లేదని, దాడుల కారణంగా నామినేషన్లు వేయలేకపోయామని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి.

# తనపై 'స్మార్ట్ గ్లాసెస్' తో స్టింగ్ ఆపరేషన్.. బాంబు పేల్చిన కర్ణాటక సీఎం డీకే!



కర్ణాటక రాజకీయాల్లో 'స్టింగ్ ఆపరేషన్' కాకరేపుతోంది. తాజాగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన సంచలన ఆరోపణలతో ఈ వివాదం ఒక కొత్త మలుపు తిరిగింది. రాజకీయనాయకులు, ప్రభుత్వాధికారులను లక్ష్యంగా చేసుకుని రహస్యంగా దృశ్యాలను బంధించేందుకు 'మెటా స్మార్ట్ గ్లాసెస్' వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తున్నారని డీకే ఆరోపించడంతో కన్నడ రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

**స్మార్ట్ గ్లాసెస్ ట్విస్ట్.. కాంగ్రెస్ నేతలే లక్ష్యమా?**

డీకే శివకుమార్ వెల్లడించిన కథనం ప్రకారం.. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త అధికారుల ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుని ఆయనను కలిశారు. ప్రారంభంలో వ్యాపార, పెట్టుబడుల అంశాలపై మాట్లాడిన ఆ వ్యక్తి.. ఆ తర్వాత మెల్లగా బూత్ స్థాయి వ్యూహాలు, అంతర్గత రాజకీయాలపై చర్చకు తెరలేపారు. ఆ సమయంలో సదరు వ్యక్తి ధరించిన 'మెటా స్మార్ట్ గ్లాసెస్' ఇందులో కెమెరా ఫీచర్ ఉన్న కళ్లద్దాలు డీకేకు అనుమానం కలిగించాయి. ఈ వ్యవహారంలో మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. సదరు పారిశ్రామికవేత్త తనతో పాటు కేరళ కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు వీడీ సతీశన్‌ను కలిసినప్పుడు మాత్రమే ఈ స్మార్ట్ గ్లాసెస్ ధరించారని డీకే పేర్కొన్నారు. కానీ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, దేవేంద్ర ఫడ్నవీస్ లేదా కేంద్ర మంత్రులను కలిసినప్పుడు మాత్రం వాటిని వాడలేదని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ రహస్య చిత్రీకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయా అనే కోణంలో డీకే అనుమానాలు వ్యక్తం చేశారు. తన వద్ద దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయని.. తగిన సమయంలో ఆధారాలను బయటపెడతానని స్పష్టం చేశారు.

**కేబినెట్ హెచ్చరికలు.. సిద్ధరామయ్య వీడియోల కలకలం**

ఈ పరిణామాలకు ముందే సిద్ధరామయ్యకు సంబంధించిన కొన్ని పాత వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఆ వీడియోల ప్రసారాన్ని నిలిపివేస్తూ బెంగళూరు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో డీకే శివకుమార్ సహచర మంత్రులను తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం. మంత్రులు, వారి వ్యక్తిగత సహాయకులు అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ సంభాషణలు, రహస్య సమావేశాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం కార్యాలయాన్ని ఇరకాటంలో పెట్టేందుకు కొన్ని ప్రైవేటు ఏజెన్సీలు నిధులు సమకూర్చి స్టింగ్ ఆపరేషన్లకు కుట్ర పన్నుతున్నాయని ఎమ్మెల్యే రవికుమార్ గణిగ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.

సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, సీక్రెట్ రికార్డింగులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరికొత్త సవాలుగా మారింది. డీకే శివకుమార్ ఆరోపణల్లోని నిజానిజాలు, పోలీసుల దర్యాప్తు నివేదికలు బయటకు వస్తే తప్ప ఈ 'స్మార్ట్ గ్లాసెస్' రహస్యం పూర్తిస్థాయిలో వీడేలా లేదు.

# రచ్చ.. ఫ్యాన్ పార్టీకి కలసి వస్తుందా? లేదా?




ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న ఘర్షణలు వైసీపీకి కలసి వస్తాయని అంచనా వేసుకుంటుంది. ప్రజలు జరుగుతున్న పరిణామాలను చూస్తున్నారని, తమ వైపు మిగిలిన ప్రాంతాల్లో మొగ్గు చూపే అవకాశాలున్నాయని జగన్ స్థానిక నేతలతో అన్నట్లు సమాచారం. కేవలం రాయలసీమలోనే నామినేషన్లు వేయలేకపోయారు. అదీ న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని వైసీపీ నేతలు నమ్ముతున్నారు. ఇది ప్రజల్లో తమకు సానుభూతి తెచ్చి పెడుతుందని విశ్వసిస్తున్నారు. తమను అడ్డుకోవడం, నామినేషన్ల పత్రాలను చించివేయడం, ఇళ్లపై పడి వాహనాలను ధ్వంసం చేయడం వంటివి సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి వైసీపీ బలంగా తీసుకెళ్లగలుగుతోంది. కేవలం రాయలసీమలో జరుగుతున్న హింసాత్మక ఘటనలు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు తమకు పోలింగ్ కేంద్రాల వద్ద అనుకూలమైన తీర్పు చెబుతారని వైసీపీ నేతలు అంటున్నారు.

**నామినేషన్ల నుంచి...**

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల రచ్చ, నామినేషన్ల వివాదాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా కలసి వస్తాయా లేదా అనేది రాష్ట్ర రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలకు దారితీస్తోంది. నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకున్న ఘర్షణలు, సుప్రీంకోర్టు జోక్యం, మరియు ఎన్నికల వాయిదా పరిణామాలు అధికార కూటమి మరియు ప్రతిపక్ష వైసీపీ మధ్య తీవ్ర రాజకీయ యుద్ధానికి కారణమయ్యాయి. నామినేషన్ల ప్రక్రియలో అధికార పార్టీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వడం లేదని వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు దీనిపై స్పందిస్తూ వైసీపీ తరఫున ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొని, ఎన్నికల తుది జాబితాను నిలిపివేయడం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేయడం వైసీపీకి నైతిక విజయం లాంటిదని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.నామినేషన్ల కేంద్రాల వద్ద జరిగిన గొడవలు మరియు అరాచకాలను చూపించి, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని హరిస్తోందని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వైసీపీ ప్రయత్నిస్తోంది. ఇది క్యాడర్‌లో ఉత్సాహం నింపేందుకు, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఉపయోగపడవచ్చు.

**కూటమి ఎదురుదాడి...**

పులివెందుల, పుంగనూరు వంటి కీలక స్థానాలతో పాటు దాదాపు 388 కి పైగా వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారు. కోర్టు ఆదేశాల ప్రకారం నామినేషన్ల గడువు పెంచితే, వెనకడుగు వేసిన అభ్యర్థులకు మళ్లీ పోటీ చేసే అవకాశం లభిస్తుంది. వైసీపీ కావాలనే ఉద్దేశపూర్వకంగా ఎన్నికలను అడ్డుకోవడానికి, వాయిదా వేయించడానికి కుట్రలు పన్నుతోందని కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎన్నికలు సకాలంలో జరగకపోతే కేంద్రం నుండి రావాల్సిన రూ. 12,500 కోట్ల నిధులు నిలిచిపోతాయని, రాష్ట్ర అభివృద్ధిని వైసీపీ దెబ్బతీస్తోందనే ప్రచారాన్ని కూటమి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాల కోసం ప్రతిపక్షాలను ఇలాగే అడ్డుకున్నారని, ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు నాటి కర్మఫలమేనని కూటమి నేతలు మరియు విశ్లేషకులు కౌంటర్ ఇస్తున్నారు. వైసీపీకి పొలిటికల్‌గా అది ఓట్లుగా మారుతుందా లేదా అనేది, క్షేత్రస్థాయిలో పెరిగిన గడువును ఉపయోగించుకుని ఆ పార్టీ ఎంత బలంగా అభ్యర్థులను నిలబెడుతుంది మరియు కూటమి ప్రభుత్వ ప్రచారాన్ని ఎలా తిప్పికొడుతుందని ఫలితాల తర్వాతనే తెలియనుంది.

# ఆళ్లగడ్డ అట్టుడుకుతుందనుకుంటే.. చప్పున చల్లారిపోయిందేమిటి చెప్మా?

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రమంతటా వేడెక్కుతున్నాయి. ప్రధానంగా రాయలసీమలో వైసీపీ, టీడీపీలు నువ్వా? నేనా? అన్నట్లు ఉన్నాయి. అయితే సీమలో ఘర్షణలకు నెలవైన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీల మధ్య ఊహించని రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇరు పార్టీల మధ్య తీవ్రమైన ఘర్షణలు, కోర్టు వివాదాలు నడుస్తున్న వేళ... ఆళ్లగడ్డలో మాత్రం రెండు పార్టీలు ఒక అంగీకారానికి వచ్చి పదవులను పంచుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇద్దరి మధ్య పదవుల విషయంలో రాజీ కుదరడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆళ్లగడ్డలో మామూలు రోజుల్లో నువ్వా? నేనా? అన్నట్లు పరిస్థితి ఉంటుంది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ల మధ్య నిరంతరం పోరు జరుగుతుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో రెండు పార్టీల నేతల అవగాహనకు వచ్చి రాజీకి రావడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**చైర్మన్ పీఠం టీడీపీ కైవసం...**

ఈ రాజీ ఒప్పందం వెనుక ఘర్షణలు లేకపోవచ్చు. కానీ కార్యకర్తలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మాత్రం ఆళ్లగడ్డ భిన్నంగా ఉందన్న వాదన మాత్రం వినిపిస్తుంది. ఇరు పార్టీల మధ్య జరిగిన అంతర్గత రాజీ లేదా వ్యూహాత్మక ఉపసంహరణల ఫలితంగా ఆళ్లగడ్డ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా టీడీపీ, వైసీపీలకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల పదవులను పంచుకుంటున్నారని అంటున్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులున్నాయి. టీడీపీ 22 వార్డులను, వైసీపీ 8 వార్డులను, జనసేన 2 వార్డులను సొంతం చేసుకున్నాయి. ఆళ్లగడ్డతో పాటు పక్కనే ఉన్న ఆత్మకూరు




మున్సిపాలిటీలో కూడా ఇరు పార్టీల నేతలు ఎటువంటి గొడవలు లేకుండా "కొన్ని మీకు.. కొన్ని మాకు" అనే పద్ధతిలో అంతర్గత ఒప్పందాలు చేసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే చైర్మన్ పీఠాన్ని టీడీపీకి వదిలేస్తూ వైసీపీ వ్యూహాత్మకంగా వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

**నంద్యాల జిల్లాలో మాత్రం...**

రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, ఆళ్లగడ్డలో మాత్రం ఈ విధంగా ఎన్నికల ఏకగ్రీవాలు, సర్దుబాట్లు జరగడం రాజకీయ వర్గాల్లో మాత్రం చర్చనీయాంశమైంది. నిరంతరం తిట్టుకుంటూ, రోడ్లపైకి వచ్చి కొట్టుకునే నేతలు పదవుల విషయంలో తమ క్యాడర్ కోసం రాజీ పడ్డారని చెప్పక తప్పదు. అయితే టీడీపీ కూడా ఒకరకంగా వెనక్కు తగ్గిందని అంటున్నారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం అనంతరం ఈ ఒప్పందం జరిగింది. ఎటొచ్చీ ఎటు పోతుందోనన్న భయం టీడీపీ స్థానిక నాయకత్వంలో ఉండటంతోనే రాజీకి ముందుకు వచ్చినట్లు కనిపిస్తుంది. ఆత్మకూరు నియోజకవర్గంలోనూ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డిల మధ్య ఉప్పు, నిప్పులా ఎప్పుడూ పరిస్థితి ఉంటుంది. అలాంటి చోట టీడీపీ, వైసీపీ నేతలు పదవులను పంచుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఆత్మకూరులో మొత్తం 32 వార్డులుంటే టీడీపీ 17, వైసీపీ 14, జనసేనకు ఒకటి చొప్పున పంచుకున్నాయి.

# రౌడీ కోతి.. 50 వేలు ఇచ్చి వదిలించుకున్నారు!



ఎక్కడైనా సమాజానికి ఇబ్బందిగా ఉన్న వ్యక్తులపై రివార్డులు ప్రకటించి.. వారిని పట్టుకునేలా చేసి.. ప్రజలు వారి నుంచి విముక్తి పొందుతారు. సదరు వ్యక్తులను జైలు పాలు చేసేందుకు సహకరిస్తారు. కానీ, చిత్రంగా ఓ కోతి విషయంలో ఏకంగా ప్రభుత్వమే స్పందించి.. 51 వేలు ఇచ్చి వదిలించుకుందంటే ఆశ్చర్యం వేస్తుంది. కానీ.. ఇది వాస్తవం. మన దగ్గర కాకపోయినా.. హరియాణాలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఆసక్తిగా మారింది.

కోతులు.. అవి చేసే చేష్టలు మనకు కొత్తకాదు. తెలంగాణలోని జగిత్యాల సహా పలు జిల్లాల్లో కోతుల బెడద ఉంది. అలానే.. అనంతపురం వంటి ఏపీ జిల్లాల్లోనూ కోతుల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఉన్నారు. దీంతో అటవీ శాఖ అధికారులు వలలు పెట్టి వాటిని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, హరియాణాలో ఓ కోతి మాత్రం అచ్చంగా రౌడీని మించిపోయిన తరహాలోనే వ్యవహరించింది. దీంతో ప్రజలు భీతిల్లిపోయారు. ఈ వ్యవహారం ప్రభుత్వాన్ని కూడా కుదిపేసింది.

హరియాణాలోని పల్వల్ జిల్లా హథీన్ మునిసిపాలిటీలో ఓ కోతి ప్రజల కంటిపై కునుకు లేకుండా చేసింది. అది వచ్చిందంటే.. ఎవరినో ఒకరిని గీరేయడం, కరవడం, వారిపై దాడులు చేయడం షరా మామూలే అన్నట్టుగా మారిపోయింది. దీంతో ఆ పట్టణ వాసులు భయ భ్రాంతులకు గురయ్యారు. గత ఆరు మాసాల్లో 50 మందిని కోతి కరిచినట్టు రికార్డులు నమోదయ్యాయి. ఇక, వస్తువులు, సరుకుల సంగతి చెప్పక్కర్లేదు. దీంతో ప్రజలు పోలీసులను ఆశ్రయించారు.

చివరకు ఈ వ్యవహారం అటవీ శాఖ అధికారులకు కూడా చేరింది. కానీ, వారు పన్నిన వలలను కూడా ఈ కోతి పాడు చేయడంతో వారు కూడా చేతులు ఎత్తేశారు. చివరకు ప్రభుత్వం ఈ కోతి బాధ్యతను మునిసిపాలిటీకి అప్పగిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. వారు కూడా ప్రయత్నం చేశారు. అయినా.. కోతి దారికి రాలేదు. దీంతో మునిసిపల్ చైర్ పర్సన్ కోతిని పట్టిచ్చిన వారికి 51 వేల రివార్డు ఇస్తామని ప్రకటించారు.

దీంతో ఓ ఇద్దరు యువకులు కోతిని వారం రోజుల పాటు శ్రమించి బంధించారు. రెండు చేతులు వెనక్కి కట్టి.. బండిపై తీసుకువెళ్లి మునిసిపాలిటీ అధికారులకు అప్పగించారు. అయితే..వారు కోతిని తీసుకువెళ్తున్న సమయంలో విషయం తెలుసుకున్న మర్కటం బాధితులు దానిని తెగ తిట్టిపోసి.. దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.

# జ్యోతిష్యం:శని త్రయోదశి..పారిజాతయోగం.. ఈరాశుల వారికి అదృష్టం వరించే టైం వచ్చేసింది..

**జ్యోతిష్యశాస్త్రంలో శని త్రయోదశికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా శనివారం రోజున త్రయోదశి తిథి రావడం ( 2026 అక్టోబర్ 24) చాలా అరుదుగా జరిగే యోగంగా భావిస్తారు. ఈసారి శని త్రయోదశి రోజు తులా రాశిలో సూర్యుడు, శుక్రుడు, బుధుడు కలిసి సంచరించడంతో త్రిగ్రాహి రాజ యోగం... పారిజాత యోగం ఏర్పడుతుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ఈ ప్రభావం వలన నాలుగు రాశుల వారికి అన్ని విధాలా కలిసి వస్తుందని పండితులు చెబుతున్నారు. ఇప్పుడు ఆ రాశుల గురించి తెలుసుకుందాం. . !**



శని వారం రోజున త్రయోదశి కలసి రావడం అత్యంత శుభప్రదంగా జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.ముఖ్యంగా దీని ప్రభావం వల్ల కొన్ని రాశులకు ఆకస్మిక ధనప్రాప్తితో పాటు జీవితంలో పెనుమార్పులు సంభవిస్తాయి. అక్టోబరు 24వ తేదీనశనివారం రోజు శని త్రయోదశిని జరుపుకుంటాం. అది కూడా శనివారం కలిసి రావడంతో నాలుగు రాశుల వారికి భారీ శుభయోగాలు ప్రాప్తిస్తాయి. ముఖ్యంగా శని త్రయోదశి వేళ త్రిగ్రహ రాజయోగంతో పాటు,పారిజాతయోగంలు కూడా ఏర్పడుతున్నాయి. దీని ప్రభావం వల్ల కొన్ని రాశులకు ఊహించని విధంగా శుభయోగాలు కల్గుతాయి.

**మేషరాశి :** శనిత్రయోదశి తులారాశిలో త్రిగ్రాహి యోగం వలన ఈ రాశి వారికి చాలా కాలంగా పెండింగ్? లో ఉన్న పనులు పూర్తవుతాయి. ఆకస్మికంగా ధనప్రాప్తి కలుగుతుంది. పూర్వీకుల ఆస్తి కలిసి వచ్చే అవకాశం ఉంది. వీరికి అదృష్ట బలం పూర్తిగా లభిస్తుంది. అనుకున్న పనులు అనుకున్నట్లు పూర్తవుతాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెట్టే వారికి మంచి లాభాలు వస్తాయి. జీవిత భాగస్వామితో బంధం మరింత బలపడుతుంది. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం నెలకొంటుంది. ఉద్యోగస్తులకు ఆఫీస్‌లో పదోన్నతులు లేదా గుర్తింపు లభించే అవకాశం ఉంది. కొత్త ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి పొదుపు చేసే అవకాశం దక్కుతుంది. ప్రేమ జీవితంలో మాధుర్యం పెరుగుతుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

**కన్యారాశి:** శనిత్రయోదశి వేళ త్రిగ్రాహి యోగం వలన ఈ రాశి వారికి సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.. పెళ్లిలో ఎదురౌతున్న ఆటంకాలు దూరమౌతాయి. నిలిచిపోయిన పనులు మళ్లీ వేగంగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి మునుపటి కంటే చాలా బలపడుతుంది. . కుటుంబ సభ్యుల సహకారంతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తిపరమైన పురోగతి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంటుంది. ఊహించని మార్గాల ద్వారా కూడా సంపద కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాల్లో ఘన విజయాలు కలుగుతాయి. ఉద్యోగస్తులకు పదోన్నతులు లభిస్తాయి. ఆస్తి వివాదం పరిష్కారమై భూలాభం కలుగుతుంది. లవ్ లైఫ్‌లో ఉన్న చిన్నచిన్న మనస్పర్థలు తొలగిపోతాయి.మంచి పెళ్లి సంబంధం కుదురుతుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు

**ధనస్సు రాశి:** త్రిగ్రాహి యోగం.. పారిజాత యోగం.. శని త్రయోదశి ఒకే రోజు రావడం వలన ఈ రాశి వారికి ఉత్సాహం పెరుగుతుంది. మీ ప్రణాళికలు విజయవంతమయ్యే అవకాశం ఉంది. మీరు తీసుకొనే వ్యూహాత్మక నిర్ణయాలు అనుకూలంగా ఉంటాయి. ఆదాయం పెరిగే సూచనలు ఉన్నాయి. కుటుంబ జీవితంలో కూడా సానుకూల మార్పులు కనిపిస్తాయి. దీనివల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ, పెళ్లి ప్రయత్నాలతో పాటు ఆదాయ వృద్ధి ప్రయత్నాలు కూడా నూరు శాతం సక్సెస్ అవుతాయి. ఆర్థిక సమస్యలు, వివాదాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. విదేశీ ఉద్యోగాలకు ప్రయత్నించడం చాలా మంచిది. . కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడే అవకాశం ఉంది. కోర్టు కేసులు మీకు అనుకూలంగా తీర్పులు వస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

**కుంభరాశి:** ఈ రాశి వారికి శని దేవుడు అధిపతి. త్రిగ్రాహి యోగం.. శని త్రయోదశి వలన ఈ రాశి వారి కెరీర్? విషయంలో శుభ పరిణామాలు చోటు చేసుకొనే అవకాశం కలదు. శని ప్రభావం వల్ల సంతానం విషయంలో శుభవార్తలు వింటారు. గతంలో మీరుసాయంచేసిన వారంతా మీకు ధనం రూపంలో కష్టకాలంలో అండగా ఉంటారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు,స్థాన చలనం కలిగే అవకాశం ఉంది. కష్టానికి తగిన ఫలితం ఉంటుంది. ఆకస్మిక ఆర్థిక లాభాలు పొందే అవకాశం ఉంది. జీవితంలో సౌకర్యాలు, విలాసాలు పెరుగుతాయి. టెక్నాలజీ ... మేనేజ్‌మెంట్‌కు రంగాలవారు బాగా విజయం సాధిస్తారు. ఏ చిన్న ప్రయత్నం తలపెట్టినా అనుకోని విజయాలు లభించే అవకాశం ఉంది. చేతి వృత్తుల వారికి అనుకోకుండాఆర్డర్లు లభిస్తాయి.ఉద్యోగం చేయాలన్న ఉద్యోగులు, నిరుద్యోగుల కల తప్పకుండా ఫలిస్తుంది. ఆస్తి వివాదాలు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

జ్యోతిష్య శాస్త్ర ప్రకారం 12 రాశులపై శనీదేవుడి ప్రభావం ఉంటుంది. దీంతో మిగత రాశుల వారు శనిదేవుడికి తైలాభిషేకం, నల్లని వస్త్రాల దానం, ఉప్పు, ఇనుప వస్తువులు, నవధాన్యాలు దానంగా ఇవ్వాలి. నెయ్యి దీపారాధన, శునకాలకు, ఆవులకు ఆహార పదార్థాలు పెట్టాలి.

చాలా మంది శనిదేవుడి ప్రభావం వల్ల కష్టాలు పడుతున్నామని చెబుతుంటారు. కానీ ఆయన మనం చేసుకున్న కర్మలను బట్టి మాత్రమే ఫలితాలను ఇస్తాడు.అందుకే మంచి పనులు చేయాలని, ఒకరి గురించి చెడు ఆలోచనలు, చెడు భావనలు చేయవద్దని పండితులు సూచిస్తున్నారు.

# మైండ్ ఫుల్ నెస్ టెక్నిక్.. జీవితం అంటే అస్సలు భయం ఉండదు..!

**మనం గతం గురించి ఆలోచిస్తూ బాధపడుతుంటాం. లేదంటే ఫ్యూచర్?ని తలుచుకొని భయపడుతుంటాం. అంతేగానీ, ప్రస్తుతం ఏం చేస్తున్నాం? ఆ చేస్తున్న పని మీద ఫోకస్ పెడుతున్నామా? అని మాత్రం ఆలోచించం. ప్రజెంట్ స్టేట్? లో ఉండటం అంత ఈజీ కాదు. కానీ, మైండ్? ఫుల్?నెస్ టెక్నిక్ ద్వారా ఇది సాధ్యమే! ఈ మధ్య ఎక్కువగా వినపడుతున్న టెక్నిక్స్? లో మైండ్? ఫుల్?నెస్ కూడా ఒకటి. ఇది మనసుపై ఎలా పని చేస్తుంది?**



మనసు చంచలమైనది. అందుకే అది ఒకచోట ఉండదు. ఆకాశంలో మబ్బుల్లాగా..ఎటు గాలొస్తే అటు ఆలోచనలు కూడా దారి తప్పి ఎగిరిపోతుంటాయి. ఊయల్లాగ ఊగే మనసుని ఒక చోట ఆపి ఉంచడం మాటలతో చెప్పినంత ఈజీకాదు. అయితే, ఆలోచనల్ని ఎందుకు కంట్రోల్ చేయాలి? వాటంతట వాటిని వదిలేయాలి అనేవాళ్లు కూడా ఉంటారు. అయితే, ఆలోచనల్ని ప్రజెంట్ స్టేట్? లో ఉంచలేనివాళ్లు గతంలో బతుకుతూ బాధపడటమో, ఫ్యూచర్? లో ఉండి భయపడటమో చేస్తుంటారు. దీని వల్ల ప్రజెంట్ స్టేట్ లో చేసే పని మీద, ఆలోచిస్తున్న విషయం మీద ఫోకస్ పెట్టలేకపోతారు. మనం ఏం చేస్తున్నా.. క్షణం క్షణం మనసు అదుపు తప్పి పోతుంటుంది. ఇదే యాంగ్జైటీ! చివరికి దీని తాలూకు నష్టం భరించాల్సింది కూడా మనమే!

## మైండ్ ఫుల్‌నెస్ అంటే?

మైండ్ ఫుల్‌నెస్ అంటే.. చాలా సింపుల్ పదం. చదవగానే ఇది మైండ్ కి సంబంధించినదని ఈజీగా అర్థమవుతుంది. ప్రజెంట్ అసలు ఏం జరుగుతుంది మనం ఏం చేస్తున్నాం మనం ఉన్న ప్లేస్ లోనే మన మనసు కూడా ఉందా అనే అవేర్ నెస్ కలిగి ఉండటం అన్నమాట. ఇలా వందశాతం ప్రజెంట్ మూమెంట్ ఆలోచనల్ని ఉంచగల కెపాసిటీనే మైండ్ ఫుల్‌నెస్ . ఇది మెడిటేషన్ లో ఒక భాగం!

మనం ఎక్కడున్నాం ఏం చేస్తున్నాం మన చుట్టూ ఏం జరుగుతుందిదానికి మనం ఎలా రియాక్ట్ అవుతున్నాం లాంటి వాటి మీద సోయి కోల్పోకుండా ఉండటం కూడా మైండ్ ఫుల్‌నెస్ అని చెప్పొచ్చు.

అందరికీ ఉంటుంది

మన ఆలోచన ఎంత దూరం వెళ్లినా... తిరిగి మనం ఏం చేస్తున్నామో అక్కడికి తీసుకురాగల కెపాసిటీ ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అంటే మైండ్? ఫుల్?నెస్ సహజంగానే ప్రతి మనిషిలోనూ ఉంటుంది. అయితే, దానికి ఎలా యాక్సెస్ ఇవ్వాలో చాలామందికి తెలియదు. మైండ్? ఫుల్?నెస్ అంటే ఏంటో కంప్లీట్ గా అర్థం చేసుకోవాలి అనుకుంటే.. దాని గురించి కేవలం పేపర్? లో , వెబ్ సైట్స్? లో, పుస్తకాల్లో చదివి వదిలేయకుండా కొన్నాళ్లు ప్రాక్టీస్ చేయడం ఉత్తమం. ఇది మెడిటేషన్? లో భాగమే అయినా.. కూర్చొని, నడుస్తూ, నిలబడి, ప్రయాణం చేస్తూ, పని చేస్తూ.. ఇలా ఎలాగైనా, ఎప్పుడైనా మైండ్? ఫుల్?నెస్ ని ప్రాక్టీస్ చేయొచ్చు.

ఇది ప్రాక్టీస్ చేసేటప్పుడు నిద్రలోకి జారుకునే అవకాశం కూడా ఉంది. అంటే మెడిటేషన్ , స్పోర్ట్స్, యోగ లాంటి యాక్టివిటీస్? తో కలిపి ప్రాక్టీస్ చేస్తే బెటర్. లేదంటే వర్క్ ప్లేస్?లో బ్రేక్ టైమ్?లోనో, జర్నీ చేస్తున్నప్పుడో దీన్ని ప్రాక్టీస్ చేయొచ్చు.

## మెడిటేషన్ కష్టమా?

మెడిటేషన్ అనగానే అది రుషులు. గురువులు, చేసేది. మనం చేయంలేం అనుకునేవాళ్లే ఎక్కువ. కళ్లు మూసుకొని కూర్చుంటే చాలు అది మెడిటేషన్ అయిపోదు. ఇలా కళ్లు మూసుకొని ప్రయత్నించి మనవల్ల కాదు అని మళ్లీ ధ్యానం వైపే చూడరు.. ధ్యానం చేయడానికి ప్రయత్నించిన వాళ్లలో ఎక్కువమంది అది కష్టమనీ, అసాధ్యమనీ అనుకోవడానికి కారణం వాళ్లు అది చేయడానికి సరిగ్గా ప్రయత్నించకపోవడమే.

నిజానికి మెడిటేషన్ ఒక పని కాదు. అదొక అనుభూతి. శరీరాన్ని, మనసును, ఎమోషన్స్? ని, శక్తులను ఒక్క తాటి మీదకు తీసుకెళ్తేనే సాధ్యమవుతుంది. ఇది నేలను సారవంతం చేయడం లాంటిది. అవసరమైన ఎరువులు, నీళ్లు ఇచ్చి మంచి విత్తనం నాటితే... చెట్టు అవుతుంది. అది పూలూ, పండ్లను ఇస్తుంది. కానీ, కేవలం కోరుకున్నంత మాత్రాన పూలూ, పండ్లు రావు. అవి రావడానికి అవసరమైన, అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తేనే సాధ్యం! అచ్చంగా ఇలాగే, మన అంతర ప్రపంచంలో అనువైన వాతావరణాన్ని కల్పించుకుంటే మనం ఎవరు? ఏం చేస్తున్నాం? అని అర్థమవుతుంది.

## ఎలా చేయాలి?

ఎక్కడైనా సరే కంఫర్ట్ గా కూర్చోవాలి. పాదం కచ్చితంగా ఫ్లోర్? ని తాకేలా చూసుకోవాలి. తర్వాత శరీరంలో కింది నుంచి పై వరకు ప్రతి అవయవం లేదా శరీరభాగం మీద ఫోకస్ పెడుతూ తల వరకూ రావాలి. అలా అన్ని శరీర భాగాలు రిలాక్స్ అయిన తర్వాత.. శ్వాస మీద లేదా హృదయం మీద ధ్యాస పెట్టాలి.

హృదయం మీద ధ్యాస పెట్టినప్పుడు ఆలోచనలు పరుగులు తీయడం గమనిస్తారు. అయితే, ఆ ఆలోచనల్ని పట్టించుకోకుండా హృదయం మీద ధ్యాస మళ్లించాలి. ఇలా ప్రాక్టీస్ చేయడం వల్ల కొన్నాళ్లకు ప్రజెంట్ స్టేట్?లో జీవించగల శక్తి వస్తుంది.

ప్రాక్టీస్?తో లాభాలు

మైండ్? ఫుల్?నెస్ ఎవరైనా చేయొచ్చు. ఇది యూనివర్సల్ క్వాలిటీస్? ను డెవలప్ చేస్తుంది. దీనికోసం ఎవరూ తమ తమ నమ్మకాల్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. దీనిని నేర్చుకోవడం కూడా చాలా ఈజీ. మైండ్? ఫుల్?నెస్ ప్రాక్టీస్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, మెడిటేషన్ చేసినప్పుడే ఇది అర్థమవుతుంది.

మనం మైండ్? ఫుల్ స్టేట్ ఉన్నప్పుడు స్ట్రెస్ తగ్గుతుంది. పనితీరు మెరుగవుతుంది. చేసే పని, సోకగా చేయగలుతాం. మన అంతర్ ప్రపంచాన్ని చూడగలుగుతాం. స్వార్థంగా ఆలోచించడం నుంచి ఇతరుల శ్రేయస్సుపై దృష్టిపెడతాం.

ఇతరులను జడ్జ్ చేయడం మానేస్తాం చేయాల్సిన పని మీద ఉత్సాహం పెరుగుతుంది. అలాగే మైండ్? ఫుల్?నెస్ వల్ల ప్రతి మనిషితో కరుణతో, దయతో మెలుగుతాం. ఆరోగ్యం, ఆనందం, పని, రిలేషన్? షిప్స్ అన్నింటిపై.. మైండ్ ఫుల్ నెస్ పాజిటివ్ ఎఫెక్ట్ చూపిస్తుంది. బిజీ, రఫ్ స్టైల్?కి అవసరమైన మెడిసిన్ ఇదే కదా!

# వాస్తు ప్రకారం ఫ్రిజ్ ఇంట్లో ఎక్కడ ఉంచితే మంచిది..?



మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా వాడుతున్న వస్తువుల్లో రిఫ్రిజిరేటర్.. అదేనండీ ఫ్రిజ్ ఒకటి. కూరగాయలు, పండ్లు, పాలు, వండిన ఆహారం.. ఇలా తినే తిండికి సంబంధించిన ఆహార పదార్థాలు పాడవకుండా ఫ్రిజ్?లో దాచుకుంటారు. అయితే.. ఈ ఫ్రిజ్?ను ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ పెడితే ప్రమాదాలకు అవకాశం ఉంది. వీలైనంత వరకూ కిచెన్ లోనే ఫ్రిజ్ ఉండాలి.కుదరని పక్షంలో హాల్?లో ఉంచుకోవాలి. ఫ్రిజ్ కోసం స్థలాన్ని ఎంచుకునేటప్పుడు, దాని పరిమాణం, తలుపు తెరవడంలో సౌలభ్యం, విద్యుత్ కనెక్షన్, వెంటిలేషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. అదే సమయంలో.. వాస్తు శాస్త్ర నమ్మకాలను పాటించి ఫ్రిజ్ ఏ దిశలో ఉంచడం ఉత్తమమో కూడా తెలుసుకోవాలని కొందరు భావిస్తుంటారు.వాస్తు ప్రకారం.. ఫ్రిజ్?ను ఇంట్లో పడమర దిశలో ఉంచడం శుభప్రదం. ఈ దిశ స్థిరత్వం, పురోగతికి సంబంధించిన కావడం వల్ల రిఫ్రిజిరేటర్‌ను పడమటి దిశలో ఉంచడం వల్ల ఇంట్లో ఆనందం, కుటుంబ శ్రేయస్సు పెరుగుతాయని ఒక నమ్మకం. అలా అని.. రిఫ్రిజిరేటర్‌ను ఒక నిర్దిష్ట దిశలో ఉంచడం వల్ల కుటుంబ ఆదాయం లేదా ఆనందం పెరుగుతుందని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. పడమర దిశలో స్థలం లేని ఇళ్లలో నైరుతి దిశలో కూడా ఫ్రిజ్ పెట్టుకోవచ్చని కొన్ని వాస్తు మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఈ దిశను స్థిరత్వం, బలానికి ప్రతీకగా భావిస్తారు. వాస్తు నమ్మకాలను పాటించాలనుకున్నప్పటికీ, రోజువారీ వినియోగానికి ఇబ్బంది లేకుండా.. ఫ్రిజ్ ఓపెన్ చేయడానికి, క్లోజ్ చేయడానికి వీలుగా ఫ్రిజ్ ఉంచడం బెటర్.

# పాదాల అందం.. ఇంట్లోనే పెడిక్యూర్.. ఎలా చేయాలంటే..!



పాదాలు అందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే పెడిక్యూర్ తప్పనిసరి. దీనికోసం పార్లర్?కేం వెళ్లాల్సిన పనిలేదు. వంటింట్లో అందుబాటులో ఉండే పదార్థాల తోనే పెడిక్యూర్ చేసుకోవచ్చు. అదెలాగంటే...

పెడిక్యూర్ కోసం ముందుగా గోళ్లకున్న నెయిల్ పాలిష్ ను పూర్తిగా తీసేయాలి. ఆ తరువాత గోళ్లని మంచి షేప్ లో కట్ చేయాలి. ఇప్పుడు టబ్బు సగం వరకు గోరువెచ్చని నీళ్లు పోసి అందులో కొద్దిగా షాంపూ, రాళ్లుప్పు, రోజ్? వాటర్, గుండ్రంగా తరిగిన నిమ్మకాయ ముక్కలు వేయాలి. ఆ నీళ్ల వేడి తగ్గేవరకు పాదాల్ని అందులో ఉంచి.. తరువాత బయటకు తీయాలి. తడి పూర్తిగా పోయాక పాదాలపై మృతకణాలు తొలగించడానికి రెండు టీ స్పూన్ల చక్కెర, రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్ పొడి, రెండు టీ స్పూన్ల నిమ్మరసం, కొద్దిగా ఆలివ్?నూనె తీసుకుని బాగా కలిపి ప్యాక్ లా వేసుకోవాలి. పూర్తిగా ఆరాక పాదాల్ని కడిగేయాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసుకుని నచ్చిన నెయిల్ పాలిష్ వేసుకుంటే ఇంట్లోనే పెడిక్యూర్ పూర్తయినట్లే. ఇదే పద్ధతిలో మెనిక్యూర్ కూడా చేసుకోవచ్చు.

# ఇంట్లో పిల్లలకు లెక్కలు ఇలా నేర్పండి.. జీవితాంతం గుర్తుంచుకుంటారు..



మూడేళ్ళ పిల్లలకు లెక్కలు రావాలంటే "పుస్తకాలే పట్టనక్కర్లేదు. అలాగని ఆన్? లైన్ క్లాసులూ అక్కర్లేదు. ముఖ్యంగా ప్రీస్కూ ల్ పిల్లలకు లెర్నింగ్ అనే కాన్సెప్ట్ లేకుండానే మ్యాథ్స్ నేర్పించొచ్చు. అంతెందుకు, మాట్లాడే భాషను పుస్తకాల్లో చూపించి నేర్పట్లేదు కదా.. అలాగే మ్యాథ్స్ ని కూడా స్కూల్లో వన్... టూ.... త్రీ.. అని నేర్చుకోకముందే పరిచయం చేయొచ్చు. ఇక్కడ మ్యాథ్స్ అంటే లెక్కలు, ఎక్కాలు అని మాత్రం కాదు. రీజనింగ్, ఆప్టిట్యూడ్ టెస్ట్ వంటివి కూడా దీనికిందికే వస్తాయి. అలాంటి విషయాల్ని చిన్నప్పుడే పిల్లలకు ఈజీగా నేర్పిం చొచ్చు. దానికి కొన్నిరకాల టెక్నిక్స్ ఉపయోగిస్తే ప్రీస్కూల్ పిల్లలు త్వరగా నేర్చుకుంటారు. పైగా వాళ్లు ఈ వయసులో నేర్చుకున్నవాటిని ఎప్పటికీ మర్చిపోరు కూడా. ఆ టెక్నిక్స్ ఏంటో పేరెంట్స్ తెలుసుకుని పిల్లలను ఎంకరేజ్ చేయాలి.

## డిడక్టివ్ రీజనింగ్

పిల్లలకు పెద్దపెద్ద లాజిక్? లతో ఏదీ చెప్పకూడదు. ఎలాంటి లాజిక్ లనైనా చిన్నచిన్న ఉదాహరణ లతో వివరించాలి. ఉదాహరణకు పిల్లాడి దగ్గర ఎల్లో, గ్రీన్ కలర్స్ లో బొమ్మలు ఉంటే.. ఎల్లో బొమ్మని చూపించి 'ఇది గ్రీన్ కలర్ బొమ్మ కాదు' అని చెప్పాలి. అప్పుడు అది ఎల్లో కలర్ అని వాళ్లకు అర్థమవుతుంది. అదేవిధంగా గ్రీన్ కలర్బొమ్మని తీసుకుని.. 'ఇది ఎల్లో కలర్ బొమ్మ కాదు' అని చెప్పాలి. దానివల్ల వాళ్లకు గ్రీన్ కలర్ అని మైండ్?లో రిజిస్టర్ అవుతుంది. మరో ఉదాహరణ ఏంటంటే.. 'పక్షులకు ముక్కులు, రెక్కలు ఉంటాయి. కాకి ఒక పక్షి' అని చెప్పాలి. అప్పుడు వాళ్లకు ఆటోమెటిక్ గా కాకికి ముక్కు, రెక్కలు ఉంటాయని అర్థమవుతుంది.

## క్లాసిఫికేషన్ అండ్ సార్టింగ్

నెంబర్స్ నేర్పించే ముందు పిల్లలకు స్టార్టవుట్ చేయడం చెప్పాలి. అంటే రకరకాల వస్తువులను పిల్లల ముందు వేసి.. ఏయే వస్తువు ఏ కేటగిరిల్లో కి వస్తాయో విడదీయమనాలి. ఉదాహరణకు ఆడుకునే బొమ్మలు, హౌస్?హోల్డ్ వస్తువులు, కారు యాక్సెసరీలు వంటివి ఒకచోట పెట్టాలి. వాటిని కేటగిరీకి అనుగుణంగా వస్తువులను సెలెక్ట్ చేయమని చెప్పాలి. అలాగే జంతువులు, పక్షులను కాళ్ల సంఖ్య ఆధారంగా వేరు చేయమని చెప్పాలి. వీటితో పాటు అమ్మమ్మల చీరలు, పెళ్లి ఫొటోల ఆల్బమ్ చూపించి పాత వస్తువులను గుర్తించేలా ట్రెయిన్ చేయాలి. అలాగే కొన్ని వస్తువులను పిల్లల ముందు పెట్టి, ఏ రకం వస్తువులు ఎన్నెన్ని ఉన్నాయో చెప్పడం పేరెంట్స్ స్టార్ట్ చేయాలి. ఇవి పిల్లలకు మ్యాథ్స్ ని ఈజీగా అర్థం చేసుకునేందుకు సాయపడతాయి.

## సంపాదకీయం

ఫ్రాన్స్ విద్యార్థి ఉద్యమం తగ్గుముఖం పట్టకపోగా, బలపడుతోంది, సమాజంలోని ఇతర వర్గాల ప్రత్యక్ష, పరోక్ష మద్దతుతో విస్తరిస్తోంది. స్కూళ్ళ స్థితిగతులను మెరుగుపరచాలంటూ మొదలైన నిరసనలకు తోడుగా పెరుగుతున్న ఇంధన ధరలు, క్షీణిస్తున్న ప్రజాసేవలు, ఖరీదవుతున్న ఇళ్ళు ఇత్యాది పలు సమస్యలు ఈ నిరసనలకు ఆజ్యంపోస్తున్నాయి. పారిస్ సహా అనేకనగరాల్లో విధ్వంసకాండ, లూటీలు సాగుతూ, వారసత్వ సంపదగా ఫ్రాన్స్ సగర్వంగా చెప్పుకొనే పలు అద్భుతమైన భవనాలు సైతం తగలబడిపోవడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. కార్మికసంఘాలు, రైతులు, సామాన్యప్రజలు కూడా వచ్చిచేరడంతో, కేవలం నెలరోజుల్లో ఈ ఆందోళన స్వరూపమే మారిపోయింది. అత్యంత కర్కశంగా ఈ నిరసనలను అణచివేయబోతున్నానంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు చేస్తున్న హెచ్చరికలతో మరింత హింసాయుతమైన పరిణామాలు చూడవలసి రావచ్చు.

ఫ్రాన్స్‌లో విధ్వంసానికి వలసదారులే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు యూరప్‌లోని చాలా దేశాల నాయకులకు సమధికోత్సాహాన్నిచ్చాయి. 'ఫ్రాన్స్ తగలబడుతోంది.. పూర్తిభిన్నమైన మరో ప్రపంచం నుంచి, గుండెలనిండా ద్వేషాన్ని నింపుకున్న వారి వలసలు, ఒకప్పుడు గొప్పగా వెలిగిన ఈ దేశాన్ని ముక్కలు చేశాయి. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా, సరిహద్దులు మూసివేయండి, మీ దేశాన్ని కాపాడుకోండి' అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మధ్యంతర ఎన్నికల్లో ఉభయసభల్లోనూ ఉన్న ఆ కాస్త మెజారిటీ కూడా రిపబ్లికన్ పార్టీ కోల్పోనుందన్న సంకేతాల నేపథ్యంలో, ఫ్రాన్స్ దారుణపరిస్థితులను చూపి అమెరికా జనాన్ని రెచ్చగొట్టడం ట్రంప్‌కు అవసరం. అమెరికా ఘనమైన వారసత్వాన్ని కాపాడి, దానిని గ్రేట్ ఎగైన్ చేయడానికే తాను వలసలను అడ్డుకుంటున్నాననీ, లేనిపక్షంలో మనమూ ఫ్రాన్స్‌లాగా కూలిపోతామని ఆయన సూచిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం ఐరోపా సరిహద్దులను తెరవడానికి పాశ్చాత్య ఉదారవాదులు కారణమనీ, మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌ను డెమోక్రాట్లు కనుక కైవసం చేసుకుంటే, ఫ్రాన్స్‌కు పట్టిన దుర్గతే తమకూ పడుతుందని అమెరికన్ ఓటర్లు గుర్తించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సలహా ఇచ్చారు.

### బలపడుతున్న విద్యార్థి ఉద్యమం

ఫ్రాన్స్ ఎంతో ఉదారంగా వలసలను అనుమతించడమే ఈ మహాఘోరానికి కారణమన్న రీతిలో యూరప్‌లోని ట్రంప్ తరహా నాయకులంతా వ్యాఖ్యలు చేస్తున్నారు. వలసలు ఒక్కటే ఫ్రాన్స్ తగలబడటానికి కారణమా? అన్న ప్రశ్నను అటుంచితే, ఫ్రాన్స్‌తో పాటు ఎన్నికలు జరగబోతున్న స్పెయిన్, ఇటలీ, పోలాండ్, గ్రీస్‌లలో వలసవ్యతిరేక వాదనలతో మితవాదులు రాజకీయంగా లబ్ధిపొందేందుకు తెగ ప్రయత్నిస్తున్నారు. యూరప్ అంతటా ఆయాదేశాల్లో అశాంతికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రజాసమస్యలన్నీ వెనక్కుపోయి, వలసలు, మతం చుట్టూ విమర్శలు ప్రధానంగా సాగుతున్నాయి. కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ ఈ హింసకు కారణమనీ, దీనివెనుక ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్ ఉన్నదంటూ మరికొందరు కుట్రసిద్ధాంతాలు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశంలో సీజేపీ ఉద్యమాలకూ, ఫ్రాన్స్ విద్యార్థి నిరసనలకూ మధ్య ఆశయాల్లో ఆదర్శాల్లో గల పోలికలను పక్కనబెట్టి ఇదంతా ఐదుఖండాల్లో, యాభైఐదుకుపైగా సంస్థల సమన్వయంతో సాగుతున్న అంతర్జాతీయ కుట్ర అని ఒక అమెరికన్ చానెల్ వాదిస్తోంది. ఇరాన్‌తో ఎడతెగని యుద్ధం చేస్తూ ఇంధనం, ఎరువుల కొరతకు కారణమై ప్రపంచాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టినవారే ఈ తరహా ఆందోళనల వెనుక విచ్ఛిన్నకరశక్తులున్నాయని ప్రచారం చేయడం విచిత్రం.

ఫ్రాన్స్‌లో మరో ఆర్నెల్లలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నందున ఈ అల్లర్లు కచ్చితంగా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. పలుసర్వేల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న పచ్చిమితవాద నేషనల్ ర్యాలీ నాయకురాలు మెరినే లీపెన్‌కు ఇవి మరింత లబ్ధిచేకూర్చవచ్చు.

భారతదేశంలో వివిధరాష్ట్రాల్లో అత్యంత దుర్భరమైన స్థితిలో ఉన్న స్కూళ్ళ చిత్రాలను సీజేపీ నాయకులు కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్‌లోనూ దాదాపు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. సగానికిపైగా స్కూళ్ళు అరవైయేళ్ళకు పైబడినవే. టీచర్ల కొరత, కారుతున్న పైకప్పులు, కిటకిటలాడుతున్న తరగతి గదులతో ఫ్రాన్స్‌లో సైతం బడులు కడుదయనీయస్థితిలో ఉన్నాయన్నది వాస్తవం. నిరసనకారుల డిమాండ్లలో అత్యధికం సరైనవేనని అంగీకరిస్తూనే, పరిష్కారాలు చూపడం కాక, ఉద్యమాన్ని కఠినంగా అణచివేస్తానని మేక్రాన్ ప్రతిజ్ఞలు చేయడం విచిత్రం.

---

# రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం..

## - సహకరించిన నాయకులు, కార్యకర్తలకు గుండ్లమడుగు జయలక్ష్మి కృతజ్ఞతలు



రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గుండ్లమడుగు జయలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి తరఫున రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా తనను ఎంపిక చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీనియర్ టీడీపీ నాయకుడు గుండ్లమడుగు శ్రీనివాసులు సతీమణి అయిన జయలక్ష్మికి రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం లభించడంతో ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ టీడీపీ నాయకుడిగా గుండ్లమడుగు శ్రీనివాసులు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. తనపై నమ్మకం ఉంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని జయలక్ష్మి పేర్కొన్నారు. అలాగే రాప్తాడు ప్రాంతంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచి సహకరించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను అభ్యర్థిగా ఎంపిక చేయడంలో సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని గౌరవిస్తూ, వారి సహకారాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని తెలిపారు. తన అభ్యర్థిత్వానికి సహకరించిన వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గుండ్లమడుగు జయలక్ష్మి స్పష్టం చేశారు.

---

# పద్మశ్రీ నుండి హిల్లరీ రోధం క్లింటన్ పురస్కారం వరకూ.. రీమా నానావతి

రీమా నానావతి 42 ఏళ్ల సేవా జీవితంలో అధిగమించిన మైలురాళ్లు ఎన్నో. 'పద్మశ్రీ' నుంచి తాజాగా 'హిల్లరీ రోధమ్ క్లింటన్ పురస్కారం' వరకూ పలు గౌరవాలను అందుకున్న రీమా... "నాకు ధైర్యం, బలం, స్ఫూర్తి భారతీయ గ్రామీణ మహిళలే" అంటున్నారు.

అవి 'సేవ' (సెల్ఫ్ ఎంప్లాయ్డ్ ఉమెన్ అసోసియేషన్) గ్రామీణ విభాగంలో రీమా నానావతి కార్యకర్తగా చేరిన తొలి రోజులు. గుజరాత్‌లో కరువు బారిన పడిన గ్రామాల్లో 'సేవ' తరఫున ఆమె సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటి దృశ్యాలు ఇప్పటికీ కళ్ళముందు కదులుతున్నాయంటారు రీమా. "పొద్దుటి నుంచి సాయంత్రం వరకూ ఎండలో కష్టపడి పని చేసిన మహిళలు... ఇళ్ళకు వెళ్ళడానికి బదులు ఊరి చివరకు వెళ్ళి, అక్కడ తుప్పల్లో కొన్ని మొక్కల కోసం వెతికేవారు. ఆ మొక్కల కింద ఉన్న చిన్న దుంపలను తీసుకొనేవారు. రాత్రి చీకటిలోనే ఇళ్ళకు వెళ్ళి, ఆ దుంపలను కడిగి, తరిగి, ఉడికించుకొని తినేవారు. రోజంతా అదే వారికి ఆహారం అనే నిజం నన్ను తీవ్ర వేదనకు గురి చేసింది" అని గుర్తు చేసుకుంటారామె. రీమా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పుట్టి పెరిగారు. ఆమె తాతల్లో ఒకరైన మహేంద్రరాయ్ నానావతి సుప్రసిద్ధ న్యాయవాది. మహాత్మాగాంధీ ఏర్పాటు చేసిన 'మహూర్ మహాజన్ సంఘ్' (టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్-టీఎల్ఏ) తరఫున పని చేశారు. మరో తాత శ్యామ్‌ప్రసాద్ వాసుదేవ అదే సంస్థకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. తన కుటుంబానికి గాంధేయవాదం, సేవా నేపథ్యం ఉన్నప్పటికీ... ఇరవై ఏళ్ళు దాటేవరకూ సామాజికమైన అవగాహన తనకు చాలా తక్కువని అంటారు రీమా. "మేము అయిదుగురు అక్కచెల్లెళ్ళం. బయటికి వెళ్తే స్నేహితులు, రెస్టారెంట్లు... జీవితం చాలా హాయిగా గడిచిపోయేది. పట్టణాల్లో పుట్టిన చాలామంది పిల్లల్లా... దేశంలోని పేదరికం గురించి కానీ, గ్రామీణ ప్రజలు మనుగడ కోసం సాగించే పోరాటం గురించి కానీ నాకు ఏమాత్రం తెలీదు" అని చెప్పారామె. మైక్రోబయాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాక... జర్మనీలో ఉద్యోగం చేయాలనేది అప్పట్లో ఆమె ఆలోచన. దానికోసం జర్మన్ నేర్చుకున్నారు. ఈలోగా సివిల్స్ మీద ఆమె దృష్టి పడింది. పట్టుదలగా చదివి... యుపీఎస్సీ పరీక్షను క్లియర్ చేశారు. ఐఏఎస్ అకాడమీలో చేరడానికి కాస్త సమయం ఉంది. ఈలోగా రీమా చదివిన కథనం ఆమె కథను మరోవైపు నడిపించింది. అహ్మదాబాద్‌లో వ్యర్థాల సేకరణకు 'సేవ' సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి ఒక పత్రికలో చదివిన రీమా... తను ఆ సంస్థను సందర్శించి, వారు చేస్తున్న సేవలను స్వయంగా చూడాలనుకుంటున్నానని ఆ సంస్థ నిర్వాహకులకు ఒక లేఖ



రాశారు. "ఐఏఎస్ ట్రైనింగ్‌కు వెళ్ళడానికి కొన్ని రోజుల ముందు... 'సేవ' నుంచి పిలుపు వచ్చింది. వారి ప్రధాన కేంద్రానికి రావచ్చునని, ఆసక్తి ఉంటే... వారి గ్రామీణ విభాగంలో పని చేయవచ్చని సూచించారు. జీతాన్ని కూడా ఆఫర్ చేశారు. దాని గురించి చాలా ఆలోచించాను. ఆ సమయంలో గుజరాత్‌లో కరువు చాలా తీవ్రంగా ఉంది. 'సేవ' నిర్వహించే సహాయక చర్యల్లో నేను పాల్గొనాల్సి ఉంటుంది. జీతం అంత ఎక్కువ కాదు. పని కూడా కష్టమే. కానీ ఐఏఎస్ కావడం కన్నా... అందులోనే నాకు సార్థకత కనిపించింది. 'ఒక ఏడాది చేసి చూద్దాం' అనుకున్నాను. వారి ఆఫర్‌ను అంగీకరిస్తూ ఉత్తరం రాశాను" అని చెప్పారు రీమా. గుజరాత్‌లో బాగా వెనుకబడిన ప్రాంతమైన బనస్కాంతాలోని రాధాపూర్‌లో... సేవా కార్యకర్తగా కొత్త ప్రయాణాన్ని 1984లో ఆమె ప్రారంభించారు. "అక్కడ నీటి, విద్యుత్ సరఫరాలు అస్తవ్యస్తంగా ఉండేవి. తిండి కూడా సరిగ్గా దొరికేది కాదు. నీటి కాలుష్యం వల్ల చర్మం మీద దద్దుర్లు, తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చేవి. ఎండ తీవ్రతను తట్టుకోలేకపోయేదాన్ని. వారంలో ఆరు రోజులు అక్కడ పని చేసి... వారాంతాల్లో అహ్మదాబాద్ వెళ్ళేదాన్ని. అక్కడ నా స్నేహితుల సౌకర్యవంతమైన జీవనం చూసి... 'నేను దీన్ని ఎందుకు ఎంచుకున్నాను?' అనిపించేది" అంటారు రీమా. మరోవైపు గ్రామస్తులతో ఆమె మమేకమయ్యారు. క్రమంగా వీకెండ్స్‌లో, పండుగల్లో వారితో గడపడం ఆరంభించారు. పూట గడవక కటకటలాడే వారి కష్టాలు చూసి చలించిపోయారు. ఏడాది పూర్తయ్యాక కూడా... 'సేవ'లోనే కొనసాగాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఐఏఎస్ ఆలోచనను పూర్తిగా పక్కన పెట్టారు. 'సేవ' వ్యవస్థాపకురాలు, 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత ఇలా భట్ నేతృత్వంలో... గ్రామీణ ప్రాంతాల్లో నీటి వసతిని పెంచడం కోసం సమగ్ర నీటి సరఫరా ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. మహిళల ఉపాధి కోసం పలు పథకాలను అమలు చేశారు. మహిళా సంఘాలను ఏర్పాటు చేసి... నిర్ణయాధికారం వారికే ఉండేలా చర్యలు చేపట్టారు. తన నిబద్ధతతో, కార్యదీక్షతో... 'సేవ'లో అంచలంచెలుగా ఎదిగారు. 1999లో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గుజరాత్ ప్రభుత్వం, అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి (ఐఎ?ఫఎడి)లతో కలిసి 2001లో గుజరాత్ భూకంప బాధితుల కోసం, వారి కుటుంబాల కోసం రీమా చేపట్టిన 'జీవిక' ప్రాజెక్ట్ కొన్ని లక్షల మందికి కొత్త జీవితాన్ని అందించింది. అలాగే 2002లో గుజరాత్ అల్లర్ల బాధితుల కోసం ఆమె రూపొందించిన 'శాంత' ప్రాజెక్ట్ కూడా మన్ననలు అందుకుంది. అలా ఆమె సారథ్యంలో ఎన్నో ప్రాజెక్ట్‌లు విజయవంతంగా అమలయ్యాయి. రీమా సేవలకు గుర్తింపుగా 2013లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ అవార్డు'తో ఆమెను సత్కరించింది. ప్రస్తుతం 'సేవ'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రీమా నేతృత్వంలో ఆ సంస్థ మన దేశంలో తెలంగాణ సహా 20 రాష్ట్రాల్లో పని చేస్తోంది. దాదాపు అయిదువేల స్వయం సహాయక సంఘాలు, 160కి పైగా సహకార సంఘాలు, దాదాపు 20 ఆర్థిక సమాఖ్యలతో ఇది విస్తరించింది. సుమారు 38 లక్షల మంది అసంఘటిత రంగ మహిళా కార్మికులు దీనిలో సభ్యులుగా ఉన్నారు. చేతివృత్తులు, గృహోపకరణాలు, దుస్తులు... ఇలా ఎన్నో ఉత్పత్తుల తయారీలో మహిళలకు శిక్షణ, ఉపాధి, స్థిరమైన ఆదాయం కల్పించడానికి ఎన్నో పథకాలను సేవా ద్వారా ఆమె అమలు చేస్తున్నారు. "కార్మికులుగా, మహిళలుగా వారి అవసరాలను నెరవేర్చడం, వారి సాధికారతకు దోహదపడడం మా లక్ష్యం" అని చెబుతున్న రీమా... ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, భూటాన్ దేశాల్లో భూకంప బాధితులైన మహిళల పునరావాసం ఉపాధి కోసం కృషి చేశారు. ప్రపంచ బ్యాంక్ సహా అనేక అంతర్జాతీయ సంస్థల సలహా మండళ్ళలో సభ్యురాలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలే 'హిల్లరీ రోధమ్ క్లింటన్' పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. "నేను యాదృచ్ఛికంగా ప్రవేశించిన 'సేవ' సంస్థే ఇప్పుడు నాకు సర్వస్వం. 'సేవ' వ్యవస్థాపకురాలు ఇలా భట్ నన్ను ఎంతో ప్రోత్సహించారు. అదే ప్రోత్సాహాన్ని ఆమె కుమారుడు, నా భర్త మిహిర్ భట్ అందిస్తున్నారు. మాకు ఇద్దరు అబ్బాయిలు. వారు కూడా సేవలో భాగస్వాములయ్యారు. ఇన్నేళ్ళుగా నన్ను నడిపిస్తున్నది గ్రామీణ మహిళలే. నాలోని సృజనాత్మకత, ధైర్యం, శక్తి... అంతా వారి చలువే" అంటారు 62 ఏళ్ళ రీమా.

---

# కుగ్రామం నుంచి అంతర్జాతీయ క్రికెట్ వరకు.. 30 ఏళ్ల స్మృతి ప్రయాణం

భారత మహిళల క్రికెట్ ఇప్పటివరకు అందించిన అత్యుత్తమ క్రీడాకారిణుల్లో ఒకరు స్మృతి మంధాన. ఇది క్రికెట్ పండితుల మాట. టెస్టులు, వన్డేలు, టీ20లు... ఫార్మాట్ ఏదైనా అందులో ఇట్టే ఒదిగిపోయి... జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇవ్వడం అలవాటుగా మార్చుకుంది ఈ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాట్స్‌వుమన్. తొమ్మిదేళ్లకే మహారాష్ట్ర అండర్-15 జట్టుకు ఎంపికై, పదకొండేళ్లకు అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్న స్మృతి పుట్టింది ముంబయిలో. ఆమె తండ్రి శ్రీనివాస్ మంధాన, సోదరుడు శ్రావణ్ కూడా జిల్లా, రాష్ట్ర స్థాయి క్రికెటర్లే. తల్లి స్మిత గృహిణి. శ్రీనివాస్ ఒకప్పుడు కెమికల్ డిస్ట్రిబ్యూటర్. స్మృతికి రెండేళ్లప్పుడు ఆమె కుటుంబం ముంబయి నుంచి మహారాష్ట్ర మాధవ్‌నగర్ శివార్లలోని సంగ్లీకి మారింది. చిన్నప్పటి నుంచీ అన్నయ్య మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించిన ఆమె... ఆటపై మక్కువ పెంచుకుంది. తరువాత అతనితో కలిసి సాధన చేసింది. పేపర్లలో వచ్చిన అతని మ్యాచ్ క్లిప్పింగ్స్‌ను కట్ చేసి భద్రపరుచుకునేది. 'ఒక రోజు నేను కూడా ఇలానే పరుగులు సాధిస్తాను. అన్నయ్యతో కలిసి నెట్స్‌కు వెళతానని చెప్పినప్పుడు మా నాన్న ఎప్పుడూ వద్దనలేదు' అంటూ ఓ సందర్భంగా గుర్తుచేసుకున్న స్మృతి వాస్తవానికి కుడిచేతి వాటం క్రీడాకారిణే. కానీ ఆమె తండ్రి తన బిడ్డను ఎడమచేతి వాటం బ్యాట్స్‌వుమన్‌గా తీర్చిదిద్దాలనుకున్నారు. అలా ఆయన నేతృత్వంలో ఆమె లెఫ్ట్‌హ్యాండర్‌గా సాధన చేస్తూ వచ్చింది. సంగ్లీ చింతామణ్‌రావ్ కాలేజీలో కామర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఈ స్టార్ ఓపెనర్ 2013లో లిస్ట్-ఎ అండర్-19 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి, ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. అది మొదలు స్మృతి రికార్డులు తిరగరాస్తూ... భారత జట్టు తలుపు తట్టింది. అదే ఏడాది భారత టీ20, వన్డే జట్టుకు ఎంపికైంది. బంగ్లాదేశ్‌తో టీ20 ద్వారా తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడే సమయానికి ఆమె వయసు 16 సంవత్సరాలు. "నేను మొదటిసారి భారత జట్టుతో కలిసినప్పుడు అక్కడి ఆటగాళ్లను, సహాయక సిబ్బందిని, కోచ్‌లను చూడటం ఒక గొప్ప అనుభూతినిచ్చింది. డ్రెస్సింగ్‌రూమ్‌లోకి అడుగుపెట్టినప్పుడు భయమేసింది. అప్పుడు ఝులన్ గోస్వామి నా దగ్గరకు వచ్చి... "ప్రతిఒక్కరికీ ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది. ఇది చాలా సాధారణం' అని చెప్పింది. అప్పుడు తను నా రూమ్‌మేట్. ఎన్నో విషయాల్లో అండగా నిలిచింది. ఇప్పుడు నేను కూడా జట్టులోకి ఎవరైనా కొత్త క్రీడాకారిణి వచ్చినప్పుడు, వారితో మాట్లాడి, భయం పోగొట్టి, సౌకర్యంగా ఉండేలా చూసుకొంటున్నాను" అంటుంది ఈ స్టార్ ఓపెనర్.



కెరీర్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌ల్లో స్మృతి ఓవర్‌సైజ్‌డ్ బ్యాట్‌తో బరిలోకి దిగింది. ఆ బ్యాట్‌కు ఒక ప్రత్యేకత ఉంది. క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ సంతకం చేసి ఇచ్చిన బ్యాట్ అది. "అన్నయ్య రాహుల్ సర్‌ను కలిసి ఒక బ్యాట్ ఇవ్వగలరా అని అడిగాడు. ఆయన నా పేరుతో సంతకం చేసి ఇచ్చారు. నా కోసం అన్నయ్య ఆ బ్యాట్ తీసుకున్నాడు. దాన్ని ఒక మెమరీగా దాచుకొందామని అనుకున్నాను. కానీ చేతిలోకి తీసుకోగానే బ్యాలెన్స్ అద్భుతంగా అనిపించింది. దాంతో ఆడటం మొదలుపెట్టాను" అంటూ చెప్పుకొచ్చిన స్మృతి ఆ బ్యాట్‌తోనే గుజరాత్‌తో జరిగిన అండర్-19 మ్యాచ్‌లో 150 బంతుల్లో 224 పరుగుల రికార్డు స్కోరు చేసింది. 2014లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి టెస్ట్ ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో 22, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు చేసి జట్టు చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించింది. నాటి నుంచి భారత జట్టులో స్మృతి విలువైన సభ్యురాలిగా మారింది. మాజీ కెప్టెన్, ఆరాధ్య క్రికెటర్ మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్‌లతో పాటు భారత బ్యాటింగ్‌కు మూల స్తంభం అయింది. అన్ని ఫార్మాట్లలో కలిపి అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో పది వేలకు పైగా పరుగులు సాధించింది. వీటిల్లో 18 సెంచరీలున్నాయి. మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలోనూ సెంచరీలు చేసిన తొలి భారత మహిళ కూడా. ఎన్నో ఏళ్ల నుంచి స్మృతి భారత మహిళా జట్టు కెప్టెన్ రేసులో పోటీపడుతోంది. జట్టుకు అద్భుతమైన ఆరంభాన్నిస్తూ, ఆపద సమయాల్లో ఆదుకొంటూ తనదైన ముద్ర వేసింది. వాస్తవానికి సారథ్య బాధ్యతలు ఆమెకు అప్పగించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. కానీ బీసీసీఐ హర్మన్‌ప్రీత్‌ను కొనసాగిస్తూ వచ్చింది. ఆసియా కప్‌కు ముందు 'మీరు కెప్టెన్సీ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగిన ప్రశ్నకు 'సిద్ధమే'నని సమాధానం ఇచ్చింది స్మృతి. గత సంవత్సరం స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్ గెలిచిన తరువాత కెప్టెన్సీ మార్పు ఉంటుందని అందరూ భావించారు. కానీ నిరాశే ఎదురైంది. ఎట్టకేలకు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన అనంతరం సారథ్య బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్టు హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రకటించింది. దాంతో స్మృతికి పగ్గాలు అప్పగిస్తున్నట్టు సెలక్షన్ కమిటీ వెల్లడించింది. ఎన్నాళ్లో వేచిన ఉదయం ఇన్నేళ్లకు ప్రసరించింది. జట్టులో అందరికంటే మెరుగ్గా రాణిస్తున్నా, ప్రతిభకు కొదవ లేకపోయినా స్మృతికి సుదీర్ఘ కాలం నిరీక్షణ తప్పలేదు. ఇదే ఆమెను అసహనానికి గురి చేసింది. వ్యక్తిగతంగా కూడా స్మృతి ఊహించని సమస్యలు ఎదుర్కొంది. ప్రేమించిన వ్యక్తితో జీవితాన్ని పంచుకోవాలని తపించినా... చివరకు ఆ బంధం అర్థంతరంగా ముగిసింది. కానీ ఆ ప్రభావం ఆటపై పడకుండా ఎంతో పరిణతితో వ్యవహరించింది స్మృతి. నేడు భారత జట్టు సారథిగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న ఆమె మరిన్ని చిరస్మరణీయ విజయాలను అందించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. దశాబ్దానికి పైగా భారత మహిళల క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన స్మృతి ఎన్నో పురస్కారాలు అందుకుంది. నాలుగుసార్లు ఐసీసీ 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. "నాకు తొమ్మిదేళ్లప్పుడు నాకంటే నాలుగైదు ఏళ్లు పెద్దవాళ్లయిన అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడేదాన్ని. వాళ్ల బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొనగలిగాను. అది చూసి మా నాన్న నన్ను సెలక్షన్ ట్రయల్స్‌కు తీసుకువెళ్లాలని అనుకున్నారు. మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహించడం మొదలుపెట్టాక... మిథాలీరాజ్, ఝులన్ గోస్వామి గురించి విన్నాను. నేను కూడా ఈ గొప్ప క్రీడాకారులతో కలిసి భారత జట్టుకు ఆడగలనని అనిపించేది" అంటూ నాటి రోజులు గుర్తు చేసుకున్న స్మృతి... పట్టుదల, అంకితభావంతో అనుకున్నది సాధించింది.

# 300వ టీ20 మైలురాయిపై భారత్ గురి.. సూర్యవంశీ రీఎంట్రీపై ఉత్కంఠ!




టీ20 ప్రపంచ ఛాంపియన్ భారత్ మరో రికార్డు ముంగిట నిలిచింది. న్యూజిలాండ్‌తో రేపు జరిగే రెండో టీ20లో బరిలోకి దిగడం ద్వారా టీమిండియా 300 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన రెండో జట్టుగా చరిత్ర సృష్టించనుంది. మరోవైపు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తిరిగి తుది జట్టులోకి వస్తాడా? అన్నది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-0తో ఆధిక్యంలో ఉన్న భారత్.. రెండో మ్యాచ్‌లోనూ గెలిచి ఆధిక్యాన్ని రెట్టింపు చేయాలని చూస్తోంది. తొలి టీ20లో ఇదే హాగ్లీ ఓవల్ మైదానంలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలిచిన భారత జట్టు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగనుంది.

**సూర్యవంశీకి అవకాశం దక్కేనా?**

తొలి మ్యాచ్‌లో పరుగుల వరద పారించిన భారత జట్టులో బ్యాటర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, శ్రేయస్ అయ్యర్, నమన్ ధీర్ కీలక పాత్ర పోషించారు. న్యూజిలాండ్ నిర్దేశించిన 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్ టీ20ల్లో తన అత్యధిక విజయవంతమైన ఛేదనను నమోదు చేసింది. అయితే రెండో మ్యాచ్‌కు ముందు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ గాయంతో దూరమయ్యాడు. కుడి తొడ కండరానికి స్వల్ప గాయం కావడంతో అతడు ఈ మ్యాచ్ ఆడటం లేదు. దీంతో వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు పెరిగాయి. అతడికి అవకాశం ఇస్తే అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించే వీలుంది. అప్పుడు సంజూ శాంసన్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే తుది జట్టు కూర్పుపై భారత జట్టు యాజమాన్యం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**అదే పిచ్.. బౌలర్లకు సవాలే!**

తొలి టీ20లో రెండు జట్లూ కలిసి భారీగా పరుగులు సాధించడంతో మరోసారి బ్యాటర్ల ఆధిపత్యం కనిపిస్తుందా? అన్న చర్చ సాగుతోంది. అదే మైదానం, అదే పిచ్‌పై మ్యాచ్ జరగనుండటంతో పరిస్థితులు బ్యాటర్లకు అనుకూలించే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ఒక మ్యాచ్ జరగడంతో పిచ్‌పై అరిగిపోయిన భాగాలు బౌలర్లకు కొంత సహకరించవచ్చని తెలుస్తోంది. తొలి మ్యాచ్‌లో భారీ స్కోరు చేసిన న్యూజిలాండ్.. చివరి వరకు పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయింది. ఈసారి బౌలింగ్‌లో మెరుగుపడి, భారత బ్యాటర్ల దూకుడును అడ్డుకోవాలని కివీస్ భావిస్తోంది. వరుసగా రెండో ఓటమి ఎదురైతే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తిరిగి పుంజుకోవడం ఆ జట్టుకు కష్టమవుతుంది. ముఖ్యంగా భారత టాప్ ఆర్డర్‌ను త్వరగా కట్టడి చేయడం న్యూజిలాండ్‌కు కీలకం కానుంది.

**300వ మ్యాచ్‌లో భారత్ రికార్డు ఏంటి?**

అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటివరకు 299 మ్యాచ్‌లు ఆడిన భారత్.. 300వ మ్యాచ్‌తో ఈ ఘనత సాధించిన రెండో జట్టుగా నిలవనుంది. పాకిస్థాన్ 304 మ్యాచ్‌లతో ఈ జాబితాలో ముందుంది. టీమిండియా ఇప్పటివరకు 199 మ్యాచ్‌ల్లో సాధారణ విజయాలు నమోదు చేయగా, సూపర్ ఓవర్, బౌల్ అవుట్ ద్వారా వచ్చిన విజయాలను కలుపుకొని మొత్తం 205 విజయాలు సాధించింది. ఈ చారిత్రక మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యాన్ని పెంచుకోవాలని శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత్ పట్టుదలగా ఉంది. మరోవైపు స్వదేశంలో సిరీస్‌ను సమం చేయాలంటే న్యూజిలాండ్‌కు ఈ మ్యాచ్ కీలకం. శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటాయి.

# వడోదరలో శ్రీ చరణి స్పిన్ మాయ.. 197 పరుగులకే జింబాబ్వే ఆలౌట్




జింబాబ్వేతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ప్రపంచ ఛాంపియన్ భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. వడోదర సమీపంలోని కోటంబిలో ఉన్న బీసీఏ స్టేడియంలో శుక్రవారం జరిగిన తొలి వన్డేలో భారత బౌలర్లు చెలరేగడంతో జింబాబ్వే జట్టు 49.5 ఓవర్లలో 197 పరుగులకే ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్ శ్రీ చరణి కేవలం 23 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఓపెనర్ లోరిన్ ఫిరిని క్రాంతి గౌడ్ తన బౌలింగ్‌లోనే క్యాచ్ పట్టి పెవిలియన్ పంపింది. అదే ఓవర్‌లో మరో వికెట్ తీసే అవకాశం భారత్‌కు లభించినా, వికెట్ కీపర్ రిచా ఘోష్ క్యాచ్ జారవిడవడంతో చిపో ముగేరి-తిరిపానో బతికిపోయింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముగేరి, మరో ఓపెనర్ మోడెస్టర్ ముపాచిక్వా కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. పవర్‌ప్లే ముగిసేసరికి జింబాబ్వే వికెట్ నష్టానికి 46 పరుగులు చేసింది.పవర్‌ప్లే తర్వాత కెప్టెన్ స్మృతి మంధాన బంతిని స్పిన్నర్ శ్రీ చరణికి అందించడం సత్ఫలితాలను ఇచ్చింది. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ చరణి తన తొలి ఓవర్లోనే 21 పరుగులు చేసిన ముగేరి-తిరిపానోను ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపింది. ఆ తర్వాత తన తర్వాతి ఓవర్లోనే 25 పరుగులు చేసి ప్రమాదకరంగా మారుతున్న మరో ఓపెనర్ ముపాచిక్వాను కూడా గౌడ్ క్యాచ్ ద్వారా పెవిలియన్ చేర్చింది. దీంతో జింబాబ్వే కష్టాల్లో పడింది. కాసేపటికే దీప్తి శర్మ బౌలింగ్‌లో షార్న్ మేయర్స్ (8) కూడా ఔట్ కావడంతో జింబాబ్వే స్కోరు వేగం మందగించింది.ఈ దశలో బెలోవ్డ్ బిజా, న్యాషా గ్వాంజురా కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ జంట వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. ఈ భాగస్వామ్యాన్ని కూడా శ్రీ చరణియే విడదీసింది. 13 పరుగులు చేసిన గ్వాంజురాను రిటర్న్ క్యాచ్ ద్వారా ఔట్ చేసింది. అయినప్పటికీ, బెలోవ్డ్ బిజా ఒంటరి పోరాటం కొనసాగించింది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా పట్టుదలగా ఆడి 64 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకుంది. మిచెల్ మవుంగా (29) చివర్లో కొన్ని దూకుడైన షాట్లు ఆడి స్కోరును పెంచే ప్రయత్నం చేసినా, ఆమెను ఔట్ చేయడం ద్వారా శ్రీ చరణి తన నాలుగో వికెట్‌ను ఖాతాలో వేసుకుంది.

చివరకు బెలోవ్డ్ బిజా 92 బంతుల్లో 4 ఫోర్లతో 62 పరుగులు చేసి జట్టు టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెను క్రాంతి గౌడ్ ఔట్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతికి ముందు టెండయ్ మకుషాను దీప్తి శర్మ బౌల్డ్ చేయడంతో జింబాబ్వే 197 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో శ్రీ చరణి 4 వికెట్లు తీయగా, క్రాంతి గౌడ్ 3, దీప్తి శర్మ 2, షఫాలీ వర్మ ఒక వికెట్ పడగొట్టారు.

# కోహ్లీ మాట నమ్మా, కానీ మోసం చేశాడు.. అందుకే రిటైర్మెంట్ ఇచ్చేశాను: అమిత్ మిశ్రా



భారత క్రికెట్ వర్గాలలో ప్రస్తుతం ఒక సంచలన వార్త తీవ్ర చర్చనీయాంశమైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కారణంగానే తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ అర్ధాంతరంగా ముగిసిపోయిందని మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా సంచలన ఆరోపణలు చేశారు. భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా నిర్వహించిన పాడ్‌కాస్ట్ బేత్ అండ్ బోల్ లో మిశ్రా పాల్గొని తన కెరీర్‌కు సంబంధించిన పలు జ్ఞాపకాలను, ఆసక్తికర విషయాలని పంచుకున్నారు.

**గాయం సమయంలో కుంబ్లే, కోహ్లీ భరోసా:**

అమిత్ మిశ్రా తన కెరీర్ ముగింపు గురించి మాట్లాడుతూ.. 2017లో ఇంగ్లాండ్‌తో బెంగళూరులో జరిగిన టీ20 మ్యాచ్‌నే తాను భారత్ తరఫున ఆడిన చివరి అంతర్జాతీయ మ్యాచ్ అని పేర్కొన్నారు. ఆ మ్యాచ్‌లో గాయపడకపోతే తాను మరిన్ని మ్యాచ్‌లు ఆడేవాడినని తెలిపాడు. ఆ సమయంలో అనిల్ కుంబ్లే భారత జట్టుకు హెడ్ కోచ్‌గా ఉండగా, విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నారు. గాయంతో జట్టుకు దూరమైన సమయంలో.. పూర్తిగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించిన తర్వాత నీకు మళ్లీ జట్టులో ఛాన్స్ కల్పిస్తామని కోహ్లీ, కుంబ్లే తనకు భరోసా ఇచ్చినట్లు మిశ్రా గుర్తు చేసుకున్నారు.

**ఫోన్ చేసినా, మెసేజ్ పంపినా నో రెస్పాన్స్:**

గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత తన రీ-ఎంట్రీ గురించి విరాట్ కోహ్లీని సంప్రదించిన ప్రయత్నాలు విఫలమయ్యాయని అమిత్ మిశ్రా ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా ఫిట్‌గా మారిన తర్వాత నేను కోహ్లీకి ఫోన్ చేశాను.. వారం నుంచి 10 రోజుల్లోగా సమాచారం ఇస్తానని కింగ్ కోహ్లీ నాతో చెప్పాడు. కానీ వారం, రెండు, మూడు వారాలు గడిచినా అతని నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నాడు. తాను ఎన్నిసార్లు ఫోన్ చేసినా కోహ్లీ ఎత్తలేదని, మెసేజ్‌లు పంపినా రిప్లై ఇవ్వలేదని ఆరోపించాడు. దీంతో తన అంతర్జాతీయ కెరీర్ ఎలాంటి క్లారిటీ లేకుండానే ముగిసిపోయిందని మిశ్రా వాపోయాడు.

**చేదు జ్ఞాపకంగా మిగిలిన మిశ్రా కెరీర్:**

భారత్ తరఫున టెస్టులు, వన్డేలు, టీ20ల మూడూ ఫార్మాట్లలోనూ రాణించి ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన అమిత్ మిశ్రా.. అనుకోని పరిణామాలతో జాతీయ జట్టుకు దూరమయ్యారు. అప్పట్లో కెప్టెన్, కోచ్‌లు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో తనను మానసికంగా బాధించిందని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



మా సికిందర్ యొక్క తాజా చీర ఫోటోషూట్

# బాహుబలిని మించిన సినిమా మళ్లీ ఆయనే ప్రకటించాలా?

భారతీయ చలనచిత్ర పరిశ్రమని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఏకైక పేరు ఎస్.ఎస్. రాజమౌళి. -బాహుబలి- చిత్రంతో టాలీవుడ్ స్థాయిని గ్లోబల్ మార్కెట్‌కు పరిచయం చేసి అటుపై -ఆర్ఆర్ఆర్- తో ఆస్కార్ అవార్డును సాధించి ఇండియన్ సినిమా చరిత్రను తిరగరాశారు జక్కన్న. అయితే -బాహుబలి- వచ్చి దశాబ్దం గడిచినా? ఇప్పటికీ ఆ రేంజ్ భారీ బడ్జెట్, విజువల్ వండర్ అనౌన్స్‌మెంట్ చేయడానికి మరే ఇతర దర్శకుడు .. నిర్మాత ముందుకు రాలేకపోతున్నారు. ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. -బాహుబలి- సృష్టించిన సునామీ ఎలాంటిదో అందరికీ తెలిసిందే.



బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడమే కాకుండా ఇండియన్ మేకర్స్‌కు గ్లోబల్ ఆశలను పరిచయం చేసింది ఆ సినిమానే. అటుపై పలువురు ప్రముఖ దర్శకులు, బడా నిర్మాతలు పాన్-ఇండియా రేంజ్‌లో భారీ చిత్రాలను ప్రకటించినా? బాహుబలి రేంజ్ మేజిక్‌ను, ఆ స్థాయిలో అంచనాలను క్రియేట్ చేయడంలో ఎక్కడికక్కడ తడబడుతున్నారు. బాహుబలిని మించిన సినిమా ..ఆ స్థాయి ప్రకటన మళ్లీ రాజమౌళి మాత్రమే చేయగలరని.. మిగతా వారంతా ఆ సాహసం చేసేందుకు వెనకడుగు వేస్తున్నారని స్వయంగా పలువురు ప్రముఖ నిర్మాతలు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు.దీనికి ప్రధాన కారణం రాజమౌళికున్న అంకితభావం, రిస్క్ తీసుకునే తత్వమే. ఒక సినిమా కోసం సంవత్సరాల తరబడి శ్రమించడం, ప్రతీ ఫ్రేమ్‌ను ఎంతో పకడ్బందీగా చెక్కడం జక్కన్న శైలి. వందల కోట్ల బడ్జెట్, భారీ విజువల్ ఎఫెక్ట్స్ దానికి తగిన బలమైన ఎమోషన్స్ ఈ మూడింటిని బ్యాలెన్స్ చేస్తూ ఆడియన్స్‌ను థియేటర్లలో కట్టిపడేసే దమ్ము రాజమౌళికే ఉందని టాలీవుడ్ మేకర్స్ నమ్ముతున్నారు. సాధారణంగా ఒక ఫ్లాప్ వస్తే కుంగిపోయే పరిశ్రమలో విజయాల తర్వాత కూడా అదే కసిని కొనసాగించడం రాజమౌళికే చెల్లింది.ప్రస్తుతం రాజమౌళి మహేశ్ తో ఓ గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాజమౌళి-మహేశ్ కాంబినేషన్ అనగానే ఇండస్ట్రీలో అంచనాలు తారాస్థాయికి చేరాయి. హాలీవుడ్ రేంజ్‌లో ఇండియానా జోన్స్ తరహా యాక్షన్ అడ్వెంచర్‌గా రాబోతున్న ఈ సినిమాపైనే అందరి కళ్లు ఉన్నాయి. -బాహుబలి-, -ఆర్ఆర్ఆర్- రికార్డులను ఈ సినిమా ఏ మేరకు తిరగరాస్తుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. సినిమా తీయడమే కాకుండా దాన్ని మార్కెట్ చేసే విధానంలో రాజమౌళి వేసే ప్రతి అడుగు ఒక పాఠం లాంటిది.ఇతర దర్శకులు ..నిర్మాతలు బాహుబలి రేంజ్ ప్రాజెక్ట్‌లను ప్రకటించక పోవడానికి ఫైనాన్షియల్ రిస్క్ కూడా ఓ కారణం. వందల కోట్లు పెట్టుబడి పెట్టి.. ప్రతి ఒక్కరినీ మెప్పించేలా స్క్రిప్ట్ సిద్ధం చేయడం చిన్న విషయం కాదు. ఒక్క తప్పు జరిగినా భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో నిర్మాతలు సైతం కొత్త ప్రయోగాలు చేయడానికి జంకుతున్నారు.

కానీ రాజమౌళి మాత్రం ఆ రిస్క్‌ను తన భుజాన వేసుకుని బాక్సాఫీస్ వద్ద సరికొత్త బెంచ్ మార్క్‌లను క్రియేట్ చేస్తూ వస్తున్నారు.అందుకే -బాహుబలి-ని మించిన సినిమా ఎప్పుడు వస్తుంది? అంటే దానికి ఒకే ఒక్క సమాధానం రాజమౌళి నుంచి వచ్చే తదుపరి ప్రకటన మాత్రమే. ఇండస్ట్రీలో ఎంతమంది కొత్త దర్శకులు వచ్చినా?ఎంత టెక్నాలజీ మారినా? బాక్సాఫీస్‌ను షేక్ చేసే ఆ పవర్‌ఫుల్ అనౌన్స్‌మెంట్ చేసే సత్తా ఒక్క రాజమౌళికే ఉందని మరోసారి రుజువు అవుతోంది. జక్కన్న నుంచి రాబోయే గ్లోబల్ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమా బాటను ఎలా మారుస్తుందో చూడాలి.



రష్మిక మందన్న రీగల్ బ్లూ కోచర్ లుక్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965